
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
మేడ్చల్
సోమవారం 28 ఆగస్టు 2017 16





ఉపాధి పనులకు జియోట్యాగింగ్..

ప్రత్యేక యాప్‌లో పనులు, చిత్రాల నమోదు

2006 నుంచే వివరాల నమోదు.. అక్రమాలకు అడ్డుకట్ట

రోజువారీగా దాదాపు రెండువేల మంది కూలీలు హాజరు

15 వేల జాబ్ కార్డుల జారీ..

ఈ పథకం కింద 500 వరకు వ్యవసాయ అనుబంధ పనులు

ముందడుగు

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు అధికారులు మరో అడుగు ముందుకేస్తున్నారు. ఉపాధి పనుల్లో భాగంగా భారీగా చోటు చేసుకుంటున్న అవినీతిని నిర్మూలించడానికి కేంద్రం ప్రభుత్వం పలు మార్పులకు శ్రీకారం చుట్టింది. అక్రమాలను అరికట్టి, పనుల్లో పారదర్శకతను పెంచేందుకు నిర్ణయించింది. ఇక నుంచి ఈ పథకం కింద చేపట్టే ప్రతి పనికి సంబంధించిన చిత్రాలు, వివరాలను భువన్‌యాప్ ద్వారా ఎన్‌ఐఆర్‌డీ (నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్) వెబ్‌సైట్‌లోకి అప్‌లోడ్ చేయనున్నారు. ఉపాధి పనుల్లో జరిగే అక్రమాలకు చెక్ పెట్టేందుకు ప్రత్యేకమైన ఈ యాప్‌ను రూపొందించారు. ఈ విధానంతో ప్రస్తుతం చేపట్టబోయే పనులే కాకుండా గడిచిన పనులను సైతం దశలవారీగా ప్రత్యేక యాప్ వెబ్‌సైట్‌లో నిక్షిప్తం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా కూలీలకు 15వేల జాబ్ కార్డులు జారీ చేశారు.

వివరాలు 2లో

చెరువులను కలుషితం చేయొద్దు

● నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన జేసీ ధర్మారెడ్డి

వ్యర్థ పదార్థాలతో చెరువులను కలుషితం చేయొద్దని జాయింట్ కలెక్టర్ ధర్మారెడ్డి సూచించారు. వినాయక నిమజ్జన ఏర్పాట్ల సందర్భంగా రాంపల్లి పాత చెరువును ఆదివారం పరిశీలించారు. సంబంధిత అధికారులు సమన్వయంతో నిమజ్జనోత్సవాలను విజయవంతం చేయాలని సూచించారు. 2



రాంపల్లి పెద్ద చెరువును పరిశీలిస్తున్న జేసీ ధర్మారెడ్డి



మేడ్చల్ చెక్‌పోస్టు వద్ద జాతీయ రహదారి పక్కన అమ్ముతున్న ఇంటికి కావాల్సిన ఫర్నిచర్

పేదోడి షాపింగ్‌మాల్

- హైవే పక్కన ఆకర్షిస్తున్న ఫర్నిచర్ విక్రయాలు
- ఇంటికి కావాల్సిన సకల వస్తువులు లభ్యం
- ధర తక్కువ.. అదనపు భారాలు ఉండవు
- పెరుగుతున్న ఆదరణ

2

ఉమ్మడి జిల్లా సమన్వయ సమితీల

ఇన్‌చార్జిగా మంత్రి మహేందర్‌రెడ్డి



16

ప్రశాంతంగా

టీఎస్‌పీఎస్సీ పరీక్ష

- మొత్తం 5,608 మంది అభ్యర్థులు
- 2,760 మంది హాజరు

7



ఏదులాబాద్‌లో పరీక్ష కేంద్రంలోకి వెళ్తున్న అభ్యర్థులు

చెరువులను కలుషితం చేయొద్దు

నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన జేసీ ధర్మారెడ్డి

కీసర : వ్యర్థ పదార్థలతో చెరువులను కలుషితం చేయరాదని మేడ్చల్ జిల్లా జాయింట్ కలెక్టర్ ధర్మారెడ్డి సూచించారు. వినాయక చవితి నవరాత్రుల్లో భాగంగా జరిగే నిమజ్జన ఏర్పాట్లను మండల పరిధిలోని రాంపల్లి పాత చెరువును ఆయన ఆదివారం పరిశీలించారు. ఈ మేరకు చెరువు వద్దకు వినాయక విగ్రహాలతో వచ్చే వాహనాలకు అనుకూలంగా మట్టిని చదును చేసేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు సహకరించాలని ఆయన ఆదేశించారు. అదే విధంగా నవరాత్రులు చెరవు వద్ద విద్యుత్ దీపాలు అమర్చాలని, నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించే అధికారులకు గ్రామపంచాయతీ అధికారులు, పాలకులు సహకరించాలని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. అదే విధంగా చెరవు వద్ద ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని, చెరువు వద్ద కు వచ్చే మార్గాలల్లో ఎలాంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. సంబంధిత అధికారులు సమన్వయంతో ముందుకు సాగి వినాయక నవరాత్రుల నిమజ్జన కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకట ఉపేందర్‌రెడ్డి, సర్పంచ్ జ్యోతిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

'పార్టీ పటిష్టతకు కృషి చేయండి'



మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు కరుణం ప్రహ్లాద్‌రావు

కొడంగల్: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ పటిష్టతకు కృషి చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కరుణం ప్రహ్లాద్‌రావు, రమేష్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక రెడ్డి బసిరెడ్డి గార్డెన్‌లో నిర్వహించిన బీజేపీ కార్యవర్గ సమావేశానికి వారు హాజరై మాట్లాడారు. బూత్ స్థాయిలో సెప్టెంబరు 17న జాతీయ జెండాను ఎగరవేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. దీంతో పాటు సెప్టెంబరు మొదటి వారంలో రన్ ఫర్ భారత్ ప్రొగ్రాంలో భాగంగా జాతీయ జెండాలతో నియోజకవర్గ కేంద్రాలలో ర్యాలీలు చేపట్టాలన్నారు. ప్రజా సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లో అవగాహన కల్పిస్తూ ముందుకెళ్లాలన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ చేపడుతున్న సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందే విధంగా కృషి చేయాలన్నారు. జిల్లాలో బీజేపీ పార్టీని బలోపేతం చేసేందుకు అందరు కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. సమావేశంలో బీజేపీ నాయకులు బంటు రమేష్, కూర వెంకటయ్య, బస్వరాజ్, కరెంట్ రాములు, మదన్, భాస్కర్, చంద్రప్ప, శ్రీనివాస్, బందప్ప ఉన్నారు.

ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా

వికారాబాద్‌లో వాలీబాల్ పోటీలు

వికారాబాద్ అర్బన్: ధ్యాన్‌చంద్ జయంతి 'స్పోర్ట్స్ డే'ను పురస్కరించుకుని జిల్లా కేంద్రంలో వాలీబాల్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని క్రీడల, యువజన అభివృద్ధి అధికారి హన్మంత్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్రీడలు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందని ఆసక్తి ఉన్న వాలీబాల్ క్రీడకారులు వారి వారి జట్ల వివరాలను 29వ తేదీ ఉదయం 9 గంటల వరకు అందజేయాలన్నారు. తరువాత వచ్చే జట్లను తీసుకోబడదన్నారు. ఇందులో గెలుపొందిన జట్లకు నగదుతో పాటు జ్ఞాపికలను అందజేస్తామన్నారు.

'దేవాలయాల అభివృద్ధికి కృషి చేయాలి'

కందుకూరు: దేవాలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు రాజకీయాలకు అతీతంగా కృషి చేయాలని బీజేపీ శాసనసభ పక్ష నేత గంగాపురం కిషన్‌రెడ్డి కోరారు. ఆదివారం స్వగ్రామమైన తిమ్మాపురంలో గల రామాలయం పక్కన రూ.35లక్షల వ్యయంతో నిర్మించతలపెట్టిన భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించిన సందర్భంగా మాట్లాడారు. గ్రామంలో 16 సంవత్సరాల క్రితం రామాలయ నిర్మాణం జరిగిందన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహ్మారెడ్డి, స్థానిక సర్పంచ్ హరిత, ఎంపీటీసీ ఈశ్వర్‌గౌడ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కడారి జంగయ్యయాదవ్, దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ముందడుగు

- ఉపాధి పనులకు జియోట్యాగింగ్..
- ప్రత్యేక యాప్‌లో పనులు, చిత్రాల నమోదు
- అక్రమాలకు అడ్డుకట్ట
- 15 వేల జాబ్ కార్డుల జారీ..
- ఈ పథకం కింద 500 వరకు వ్యవసాయ అనుబంధ పనులు



(ఆంధ్రజ్యోతి, మేడ్చల్‌జిల్లా ప్రతినిధి)

మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనులు చేపట్టేందుకు జిల్లా యంత్రాంగం కసరత్తు చేస్తోంది. ఈ పథకం కింద ప్రతి సంవత్సరం కూలీలకు తగ్గట్టుగా నైపుణ్యం లేని పనులను, గ్రామానికి అవసరమైన మౌలిక వసతులు కల్పన పనులు గుర్తించి బడ్జెట్‌ను రూపొందిస్తారు. ఈ మేరకు డీఆర్డీవో అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో మేడ్చల్ నియోజకవర్గంలోని నాలుగుగ్రామీణ మండలాలతో పాటు కుత్బుల్లాపూర్ మండలంలో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం (ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్) కింద పనులు జరిగేవి కావు. ఈ మండలాల్లో పథకం కింద కేవలం మరుగుదొడ్ల నిర్మాణం, హరితహారం, ఇంకుడు గుంతల తవ్వకం వంటి పనులను చేపట్టేవారు. జిల్లాల పునర్విభజనలోనూ మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా గ్రామీణప్రాంతంలో పాటు సెమీఅర్బన్, అర్బన్‌ప్రాంతాలను కలుపుతూ ప్రభుత్వం ఏర్పాటుచేసింది. కొత్తగా ఏర్పడిన జిల్లాల్లో ఈ పథకం కింద పలు పనులు చేపట్టాలని జిల్లా యంత్రాంగం నిర్ణయం తీసుకుంది. వ్యవసాయ అనుబంధ పనులు చేపట్టవచ్చని గ్రామీణాభివృద్ధి శాఖ అనుమతి ఇచ్చింది. ఉపాధి పనుల అక్రమాలకు అడ్డుకట్ట వేయాడానికి 2006 నుంచే వివరాలు నమోదు చేస్తున్నారు. దీంతో గతేడాది నుంచి పనులు ప్రారంభమయ్యాయి. జిల్లాలో మొత్తం 14 మండలాలు ఉండగా వీటిలో 8మండలాలు అర్బన్ ప్రాంతాల్లో ఉన్నాయి. మొత్తం 77 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వీటిలో కీసర మండలంలో 12గ్రామపంచాయతీలు ఉన్నాయి. అదేవిధంగా శామీర్‌పేట్‌లో మండలంలో 24, మేడ్చల్‌లో 16, ఘట్‌కేసర్‌లో 21, కుత్బుల్లాపూర్ మండలంలో 6, బాచుపల్లిలో 2, దుండిగల్ గండిమైసమ్మలో 4గ్రామపంచాయతీలు ఉన్నాయి. అయితే ఈ పథకం కింద పనులు చేపట్టాలంటే జాబ్‌కార్డులు తప్పనిసరిగా ఉండాలి. జిల్లా వ్యాప్తంగా దాదాపు 15వేల కార్డులను జారీ చేశారు. పలు మండలాల్లో వ్యవసాయ అనుబంధ పనులు పంపాండ్ల నిర్మాణం, హరితహారం పథకం కింద మొక్కలు నాటేందుకు గుంతలను తవ్వడం, స్వచ్ఛభారత్ మిషన్‌లో మరుగుదొడ్ల నిర్మాణం, భూగర్భజలాలను పెంపొందించేందుకు పలు పనులు చేపట్టారు. ఈ పథకం కింద రోజువారీగా దాదాపు రెండువేల మంది కూలీలు హాజరవుతున్నారు. ఈ పథకం కింద చేపట్టిన పనులను ఇంటర్నెట్‌లో నమోదు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. ఇందుకోసం ప్రభుత్వం ప్రత్యేకంగా వెబ్‌సెట్‌ను రూపొందించింది. ఇప్పటివరకు జిల్లాలో చేపట్టిన ఉపాధిహామీ పథకం పనుల వివరాలు, ఫోటోలు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. జిల్లాలో ఈ పథకం కింద దాదాపు 500వరకు పనులు చేపట్టారు. చేసిన పనుల ఫోటోలను జియోట్యాగింగ్ ద్వారా అనుసంధానం చేస్తున్నారు. నాలుగునెలల నుంచి జిల్లాలోని పలు పంచాయతీల్లో పూర్తయిన పనుల వివరాలు సేకరించి ఇంటర్నెట్‌లో నమోదు చేస్తున్నారు. శాశ్వత ప్రాతిపదికగా చేపట్టిన పనులను మాత్రమే నిక్షేపించి, జియోట్యాగింగ్‌కు అనుసంధానం చేయనున్నారు. దీనివల్ల ఎక్కడి నుంచైనా ఈ పథకం కింద చేపట్టిన పనులను సులువుగా చూసుకోవచ్చు.

చేపట్టనున్న పనులు

పథకాన్ని జిల్లాలో పకడ్బందీగా అమలు చేసేందుకు తగిన ప్రణాళికలు రూపొందిస్తున్నారు. మండలాల వారీగా గ్రామసభలు నిర్వహించనున్నారు. ఈ సభల్లో పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, డీఆర్డీవో అధికారులు పాల్గొననున్నారు. రైతులతో, కూలీలతో చర్చించి, మండలాల వారీగా గ్రామసభలు పూర్తి చేసి, గ్రామాల్లో చేపట్టాల్సిన పనులపై పూర్తిస్థాయి నివేదికను రూపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలో భూగర్భజలాల పెంపుకు సమగ్ర వాటర్‌షెడ్ పనులు చేపడుతారు. గ్రామాల్లో అన్ని వర్గాల ప్రజలను భాగస్వామ్యులను చేసి ఎస్సీ, ఎస్టీ, సన్న,చిన్నకారు రైతుల బంజరు భూముల అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. కొత్తగా పంట కాల్వలను తీయడం, ఫీడర్ కాల్వల్లో, పంటకాల్వల్లో పూడిక తీయుట వంటి పనులు చేపట్టనున్నారు. అదేవిధంగా పశువులకు నీటి తొట్టీలు, తాగునీటి పైపులైన్లు, మినీవాటర్ ట్యాంకులు, ఆర్వో ప్లాంట్లు, చేపడుతారు. సహజ వనరుల కింద నీటి నిల్వ కందకాలు, మట్టికట్టలు, విడి రాళ్లకట్టుట, ఫారం పాండ్లు, ఊటకుంటలు, చెక్‌డ్యాంలు, పశువుల పాకల నిర్మాణం, కోళ్లఫారాలు, ఫిట్‌లను నిర్మిస్తారు. ఉత్పాదక పెంపు కింద వ్యవసాయ, పశుసంవర్ధక, ఉద్యానవన, మత్స్యశాఖ తదితర సంఘాలకు కొంత రుణాన్ని కూడా అందజేస్తారు. చేపల ఉత్పత్తి కుంటల నిర్మాణం, మైనర్ ఇరిగేషన్ కాలువల్లో పూడికతీత, మంచినీటి చెరువులు, రజక చెరువుల్లో పూడికతీత పనులు చేపట్టనున్నారు. బంజరుభూముల్లో, రోడ్డుకు ఇరువైపులా చెట్లు నాటడం వంటి పనులు చేపట్టేందుకు ప్రణాళికను రూపొందిస్తున్నారు.

పేదోడి షాపింగ్‌మాల్

- హైవే పక్కన ఆకర్షిస్తున్న ఫర్నిచర్ విక్రయాలు
- ఇంటికి కావాల్సిన సకల వస్తువులు లభ్యం
- ధర తక్కువ.. అదనపు భారాలు ఉండవు
- పెరుగుతున్న ఆదరణ



జాతీయ రహదారి పక్కన అమ్ముతున్న ఫర్నిచర్, సామగ్రి

మేడ్చల్ : నేడు పెరిగిపోతున్న ధరలతో సామాన్యులు, మధ్యతరగతివారు తమ కోరికలను తీర్చుకోలేని పరిస్థితి. చిన్నపాటి ఉద్యోగం లేదా చిన్నపాటి వ్యాపారం చేస్తున్న వారు తమ సంపాదనను ఆచి తూచి ఖర్చు చేస్తూ కుటుంబాన్ని నెట్టుకురావాల్సి ఉంటుంది. పెద్ద పెద్ద దుకాణాలకు వెళ్లి వస్తువులు కొనలేరు. ఉన్నంతలో తమకు అందుబాటులో ఉండే వాటి కోసం వెతుకుతుంటారు. ఇలాంటివారిని ఇట్టే ఆకర్శిస్తుంటాయి మేడ్చల్ జాతీయరహదారి వెంబడి గల ఫర్నిచర్ విక్రయాలు. దీనినే చాలా మంది పేదోడి షాపింగ్‌మాల్‌గా పిలుచుకుంటారు. మేడ్చల్ చెక్‌పోస్టు సమీపంలో జాతీయరహదారి వెంబడి దారిపొడవునా ఏర్పాటు చేసిన ఈ ఫర్నిచర్ సముదాయాలు హైవేపై వెళ్లే వారిని ఇట్టే ఆకర్శిస్తాయి. పెద్ద పెద్ద భవనాల్లో ఏర్పాటు చేసిన షాపింగ్‌మాల్స్‌కు ఏ మాత్రం తీసిపోనివిధంగా ఉంటాయి. జాతీయరహదారికి ఆనుకునే పెద్ద పెద్ద గూడారాలు ఏర్పాటు చేసుకుని ఇంటికి కావాల్సిన సకల వస్తువులు విక్రయిస్తుంటారు. అందమైన మంచాలు, బెడ్‌లు, దివాన్‌లు, కుర్చీలు, టీపాయిలు, పరుపులు, దిండులు తదితర వస్తువులు ఇక్కడ లభ్యమవుతాయి. ఇక్కడే కాదు మేడ్చల్ చెక్‌పోస్టు వద్ద, సుచిత్ర, బోయిన్‌పల్లి చెక్‌పోస్టు వరకు జాతీయరహదారి వెంబడి ఈ విక్రయాలు కొనసాగుతున్నాయి. రాజస్థాన్‌కు చెందిన వారు మేడ్చల్ నుంచి నగరం వరకు జాతీయరహదారి వెంబడి ప్రత్యేక గూడారాలు వేసుకుని వీటిని తయారు చేస్తూ విక్రయిస్తుంటారు. వీరికిదే జీవనోపాది. ఇక్కడ ఇంట్లోకి కావాల్సిన అన్ని వస్తువులు చౌకగా లభిస్తుంటాయి. దీనితో ఈ రోడ్డుగుండా నగరంకు రాకపోకలు సాగించేవారు తమ ఇళ్లల్లోకి కావాల్సిన వస్తువులను కొనుగోలు చేస్తుంటారు. భారీ షాపింగ్‌మాల్స్‌కు, ఇక్కడ లభించేవాటికి పెద్ద స్థాయిలో తేడా ఉంటుండంతో చాలా మంది ఇక్కడ కొనుగోలు చేస్తుంటారు. నాణ్యత విషయంలో రాజీపడే వారు మాత్రమే షాపింగ్ మాల్స్‌కు వెళ్తుంటారు. ధర తక్కువే కాబట్టి ఉన్నన్ని రోజులు ఉంటుంది అనుకునే వారు పేదోడిషాపింగ్‌మాల్‌ను ఆశ్రయిస్తారు. పైగా జీఎస్‌టీలాంటి అదనపు భారాలు ఉండవు. వీటితో పాటు చిన్న పిల్లల ఆట సామగ్ని క్రికెట్ బ్యాట్‌లు, వికెట్లు, చెక్క బొమ్మలు తదితర వస్తువులను చౌక ధరలో విక్రయిస్తుంటారు. వివిధ జిల్లాల నుండి నగరంకు రాకపోకలు సాగించే వారు ఇక్కడ కొనుగోలు చేస్తుంటారు. రోడ్డు పక్కన ఏర్పాటు చేసిన ఈ షాపింగ్‌మాల్స్‌కు రోజు రోజుకు ఆదరణ పెరుగుతున్నది. మేడ్చల్ చెక్‌పోస్టు సమీపంలోనే పారిశ్రామిక వాడ కూడా ఉండటంతో ఇక్కడ వివిధ పరిశ్రమల్లో పనిచేసే వారు జీతాలు పడగానే తమ ఇళ్లల్లోలకి కావాల్సిన వస్తువులను తీసుకెళ్తుంటారు. ప్రస్తుతం చెక్‌పోస్టు నుంచి జాతీయ రహదారి వెంబడి దాదాపు అర కిలోమీటరు మేర ఈ వ్యాపారం విస్తరించి ఉన్నది. పెద్ద పెద్ద షాపింగ్‌మాల్స్‌కు వెళ్లలేని వారికి ప్రత్యామ్నాయంగా పేరుగాంచిన ఈ పేదోడిషాపింగ్‌మాల్స్‌తో ఎంతో మందికి ఉపాధి కూడా లభిస్తున్నది.



చౌదరగిగూడలో అసైన్డ్ భూమిలో ఇటీవల కూల్చివేసిన భవనాలు

చౌదరిగూడ అసైన్డ్ భూమి విక్రయదారులైన బిల్డర్లపై

క్రిమినల్ కేసులు

ఘట్‌కేసర్: వివాదాస్పదంగా మారిన చౌదరిగూడ అసైన్డ్ భూమి విక్రయదారులపై ఎట్టకేలకు పోలీసులు క్రిమినల్ కేసులు నమోదు చేశారు. మేడ్చల్ జిల్లా, ఘట్‌కేసర్ మండలంలోని చౌదరిగూడలో సర్వేనెంబర్ 867 పై 1లోని అసైన్డ్‌భూమిని మృతిచెందిన సర్పంచ్ మన్నెం రంగారెడ్డి పేరుతో 1972లోనే లేఅవుట్ ఏర్పాటు చేసినట్లు సృష్టించారు. 2016 నుంచి పనులు ప్రారంభించి రిజిస్ట్రేషన్లు సైతం చేశారు. ఈ స్థలంలో ఏకంగా 40 ఇళ్ళు నిర్మించారు. ఈ విషయమై ఇటీవల ప్రతిపక్ష పార్టీలన్ని అఖిలపక్షంగా ఏర్పడి పలుమార్లు ఆందోళనలు చేశారు. దీంతో అధికారులు స్పందించి నిర్మాణదారులకు గ్రామపంచాయతీ నుంచి జూన్ 24న గత నెల, 5, 15 తేదీలలో నోటీసులు జారీ చేశారు. ఐనప్పటికి నిర్మాణదారుల నుంచి ఎలాంటి వివరణలు రాకపోవడంతో ఈ నెల 21న ఉదయం 8 గంటలకు ఎక్సకవేటర్లు, పంచాయతీ సిబ్బందితో కలిసి రెవెన్యూ, పంచాయతీశాఖల అధికారులు సంయుక్తంగా కూల్చివేతలు చేపట్టారు. లక్షలాది రూపా యాలు వెచ్చించి నిర్మించికున్న ఇళ్ళను పేకమేడాళ్ళ కూల్చివేస్తుంటే ఇళ్ళ కొనుగోలుదారులు విలవిలాడిపోయారు. వెంటనే నిర్మాణదారులను తమ డబ్బులు తమకు చెల్లిస్తే ఇళ్ళు వదిలేసి వెళ్ళుతామని స్పష్టం చేశారు. స్థలం కొనుగోలు చేసి ఇళ్ళు నిర్మిస్తున్న మేస్త్రీలు ఏమి చేయాలో తెలియక స్థలం విక్రయదారుల్ని (బిల్డర్లను) సంప్రదించడానికి ప్రయత్నించగా వారు అందుబాటులో లేరు ఇళ్ళ కొనుగోలుదారుల ఒత్తిడి రోజు రోజుకు ఎక్కువ అవుతుండటంతో చేసేది లేక సాంబయ్య అనే మేస్త్రీ పోలీసులను ఆశ్రయించాడు. తమకు తప్పుడు పత్రాలు సృష్టించి అసైన్డ్ భూమిని లేఅవుట్ చేసి తమకు ప్లాట్లు విక్రయించి మోసగించారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారించిన పోలీసులు మేకల దుర్గారెడ్డి, ఎ వెంకటేష్, పి.శ్రీకాంత్, సిహెచ్ వెంకట్‌రెడ్డి, రాకేష్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, అర్. వెంకట్‌రెడ్డిలపై ఇళ్ళ నిర్మాణాలకు అన్ని అనుమతులు ఉన్నాయని నమ్మించడంతోనే తాను ప్లాటు కొనుగోలు చేశానని గుంజీ సాంబయ్య ఫిర్యాదులో పేర్కొన్నారు. తనతో పాటు వీరాస్వామి, రాజేందర్‌గౌడ్, తన్నీరు వెంకయ్య, కె. వెంకట నర్సింహ, జాల కృష్ణ, గుంజీ వెంకటేశ్వర్లు ప్లాట్లు కొనుగోలు చేసి మోసపోయామని వివరించారు. మొదటి నుంచి వివాదాస్పదంగా మారిన చౌదరిగూడ సర్వేనెంబర్ 867పై 1లోని దాదాపు ఆరున్నర ఏకరాల భూమిలో ఇళ్ళ నిర్మాణం ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ విషయమై పోలీసులు 420, 406, రెడ్‌విత్ 34, ఐపీసీ సెక్షన్ల కింద కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

రాష్ట్ర స్థాయి ఉత్తమ కూరగాయ రైతులను

సన్మానించిన కేంద్ర మంత్రి దత్తాత్రేయ

శామీర్‌పేట : ప్రభుత్వాలు రైతులను ప్రోత్సహించాలని కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ అన్నారు. ఆదివారం నగరంలో నారాయణగూడలోని కేశవ మెమోరియల్‌లో బలరామ జయంతిని పురస్కరించుకుని రైతు దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి దత్తాత్రేయ విచ్చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులను ప్రోత్సహిస్తేనే దేశానికి మనుగడ ఉంటుందన్నారు. వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న వారికి ప్రోత్సాహం అందిస్తున్న భారతీయ కిసాన్ సంఘ్‌ను మంత్రి అభినందించారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ కూరగాయాల రైతులుగా ఎంపికైన శామీర్‌పేట మండలం బాబాగూడకు చెందిన దాసరి బాలమణి, ఆగం రెడ్డి దంపతులను కేంద్ర మంత్రి దత్తాత్రేయ ఘనంగా సన్మానించి ఉత్తమ అవార్డులను ప్రదానం చేశారు.



ఉత్తమ కూరగాయ రైతులను సన్మానించిన కేంద్ర మంత్రి దత్తాత్రేయ

గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

● సబ్సిడీ గొర్రెల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి

ఘట్‌కేసర్ రూరల్: ప్రభుత్వం అందజేస్తున్న సబ్సిడీ గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని గొల్లకురుమలు సద్వినియోగం చేసుకోని ఆర్థికంగా పరిపుష్టి పొందాలని మేడ్చల్ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఇస్మాయిల్‌ఖాన్‌గూడ పంచాయతీ ఆవరణలో ఆదివారం సబ్సిడీ గొర్రెల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులకు గొర్రెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండి గొల్లకురుమల యువకులు గొర్రెకాపరుల సహకారం సంఘంలో చేరిన వారికి గొర్రెలను పంపిణీ చేస్తున్నట్లు గుర్తు చేశారు. సంఘంలోని సభ్యులను ఎ.బి గ్రూపులుగా చేసి ముందుగా ఎ గ్రూపు సభ్యులకు, తరువాత బి గ్రూపు సభ్యులకు గొర్రెలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కులవృత్తుల అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని, అందులో భాగంగానే గొల్లకురుమలకు సబ్సిడీపై గొర్రెల పంపిణీ, మత్స్యకారులకు చేప పిల్లల పంపిణీ, గీత కార్మికులకు బీమా సౌకర్యం, నాయీబ్రాహ్మణులకు సబ్సిడీపై యంత్రాలు, చేనేత కార్మికులకు మగ్గం యంత్రాలు పంపిణీ చేస్తున్నట్లు ఆయన గుర్తు చేశారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి

కులవృత్తులకు పూర్వవైభవం తీసుకురావడానికి ముఖ్యమంత్రి ప్రణాళికలు సిద్ధం చేశారని తెలిపారు. రెండు సంవత్సరాల వరకు సబ్సిడీ గొర్రెలను విక్రయించొద్దని, రెండు ఏళ్ళు కష్టపడి పెంచితే అవే గొల్లకురుమలకు ఆర్థిక వనరులు అవుతాయన్నారు. అంతకంటే ముందు గొర్రెలను విక్రయిస్తే రెవెన్యూపరమైన చర్యలు తీసుకోవడమే కాకుండా క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు. ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేవిధంగా ప్రజాప్రతినిధులు కృషిచేయాలన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్ళాలని సూచించారు. గ్రామంలో 20 యూనిట్ల గొర్రెలను పంపిణీ చేశారు. ఎమ్మెల్యేను గొంగడి, రూమాల్‌తో సత్కరించి, గొర్రెపిల్లలను బహుకరించారు. అనంతరం పంచాయతీ ఆవరణలో మొక్కలను నాటి నీరుపోశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బండారి శ్రీనివాస్‌గౌడ్, జడ్పీటీసీ మంద సంజీవరెడ్డి, స్థానిక సర్పంచ్ గొంగళ్ళ మాధవిబాలేష్, రైతు సేవా సహకార సంఘం చైర్మన్ గొంగళ్ళ స్వామి కురుమ, ఎంపీటీసీ నర్రి శ్రీశైలం, మండల పశువైద్యాధికారి ఎం. పద్మిని, ఉపసర్పంచ్ అంజుల, వార్డుసభ్యులు వెంకటేష్, శంకర్, పరమేష్, సింగిల్ విండో డైరెక్టర్లు కొంతం అంజిరెడ్డి, బొక్క ప్రభాకర్‌రెడ్డి, నాయకులు గొంగళ్ళ బాలేష్, అచ్చిని నర్సింహ, కొండకల్ల లింగం, రాజా రమేష్ సత్యం పశువైద్యసిబ్బంది భగవాన్.

పింఛన్ విద్రోహ దినాన్ని విజయవంతం చేయాలి

● టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ పిలుపు

కీసర రూరల్ : పింఛన్ విద్రోహ దినాన్ని విజయవంతం చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎస్. రాజశేఖర్ పిలుపునిచ్చారు. ఆదివారం నేరేడ్‌మెట్‌లోని ఉన్నత పాఠశాలలో నిర్వహించిన టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశానికి విచ్చేసిన ఆయన మాట్లాడుతూ యుఎస్‌పిసి పిలుపు మేరకు సెప్టెంబర్ ఒకటిన తలపెట్టిన పింఛన్ విద్రోహ దినానికి పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. పాత పింఛన్ విధానాన్నే కొనసాగించాలన్న ఏకైక లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు అందరూ తమ విధులకు సామూహిక సెలవు పెట్టి, నల్ల బ్యాడ్జీలు ధరించి, జిల్లా కలెక్టరేట్ వద్ద నిర్వహించే ధర్నాలో పాల్గొనాలని తెలిపారు. ఈ ధర్నాతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కళ్ళు తెరిపించాలన్నారు. ఇటీవలి కాలంలో చనిపోయిన, రిటైరైన సీపీఎస్ ఉద్యోగుల, ఉపాధ్యాయుల కుటుంబాలు గ్రాట్యుటీ, పీఎఫ్ లేక, కుటుంబ పింఛన్ అందక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని వాపోయారు. సీపీఎస్ విధానంపై రాష్ట్ర ప్రభుత్వం ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందన్నారు. అసెంబ్లీలో సీపీఎస్ విధానమే మంచిదని ఊదరగొడుతూ, ఎంపీలు ఢిల్లీలో ఈ విధానం కిరాతకమైనదని, కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని పోరాడటంలో ఔచిత్యమేమిటని ప్రశ్నించారు. టిఎస్‌యూటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.రమేష్‌కుమార్ ప్రసంగిస్తూ ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేసే కుటిల ప్రయత్నాలను మానుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. సర్వీస్ రూల్స్ ఆమోదం పొందినందున నూతన రూల్స్ రూపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పి.మల్లేష్, డిఎల్.ప్రసన్నకుమారి, కోశాధికారి డాక్టర్ పి.జగన్నాథ్, కార్యవర్గ సభ్యులు ఎన్.బాలాజీ, జయసింహారెడ్డి, ఉపేందర్, ఎన్‌యుబి శివకుమార్, రత్నం, నీరజ, వివిధ మండలాల ప్రధాన బాధ్యులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాజశేఖర్

పార్టీ బలోపేతానికి

ప్రతి కార్యకర్త కృషి చేయాలి

● బీజేపీ జిల్లా అధ్యక్షుడు మాధవరం కాంతారావు



పార్టీలో చేరిన వారితో మాధవరం కాంతారావు

కీసర రూరల్ : పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు మాధవరం కాంతారావు పిలుపునిచ్చారు.

ఆదివారం జిల్లా పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశంలో, జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ సందీప్‌మిశ్రా ఆధ్వర్యంలో దాదాపు 50 మంది ఐటీ ఉద్యోగులు బీజేపీలో చేరారు. వీరందరికి జిల్లా అధ్యక్షుడు కాంతారావు పార్టీలో చేరుతున్న జె.మురళీధర్, ఆర్.బ్రహ్మేంద్ర, ఏ.ప్రవీణ్, బి.శరత్‌బాబు, సి.రాము, పి.సురేష్, కె.శేఖర్, సుబ్రహ్మణ్యంలకు కండువా కప్పి, పార్టీ సభ్యత్వం ఇచ్చి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ.. దేశ ప్రధాని నరేంద్రమోదీ ఐటీ రంగానికి ప్రపంచ స్థాయిలో ప్రాముఖ్యత కల్పిస్తూ డిజిటల్ ఇండియా వంటి పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు.

బీజేపీ పాలిత ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి, అవినీతిరహిత, పారదర్శకమైన పాలనపట్ల ఆకర్శితులై బీజేపీలో చేరడం సంతోషించదగ్గ విషయమని పేర్కొన్నారు. బీజేపీలో చేరుతున్న వారి సేవలు పార్టీ అభివృద్ధికి ఎంతగానో దోహదం చేస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి కే.సత్తిరెడ్డి, కార్యదర్శి వీరమళ్ళ కేశవరావు, బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి విజిత్‌వర్మ, ప్రధానకార్యదర్శి పవన్‌కుమార్, ఐటీసెల్ జిల్లా కో కన్వీనర్లు తరుణ్‌సింగ్, కే.శేఖర్, యంజాల మల్లేష్, ఆర్.రంగారావు తదితరులు పాల్గొన్నారు.

రామకృష్ణాపురం రైతు బజార్‌లో కూరగాయల ధరలు

నేరేడ్‌మెట్: టమాట-43, వంకాయ-25, బెండకాయ-23, పచ్చిమిర్చి-23, కాకరకాయ- 18, బీరకాయ-18, క్యాబేజి-17, బీన్స్-33, క్యారెట్-41, కాలిఫ్లవర్-18, దొండకాయ-25, చిక్కుడు-43, గోకరకాయ-23, బీట్‌రూట్-23, కాప్సికం-31, ఆలుగడ్డ-15, కీరా-13, దోసకాయ-15, సొరకాయ-13, పొట్లకాయ-13, కందగడ్డ-21, అరటి-10, చామగడ్డ-25, ముల్లంగి-9.



నిత్య పూజలందుకుంటున్న బొజ్జగణపయ్య

- ఆకట్టుకుంటున్న పలు వినాయక మండపాలు
- పలు కాలనీలలో మంటపాలవద్ద అన్నదానం

వెంకటాపురం : జై బోలో గణేశ్ మహరాజ్‌కి జై అంటూ వినయక మంటపాలన్ని మార్మోగుతున్నాయి. అల్వాల్ సర్కిల్ పరిదిలోని 135 డివిజన్ వెంకటాపురంలో వెలసిన వినాయక మంటపాలు పలువురిని అకట్టుకుంటున్నాయి. సుభాష్‌నగర్, వెంకటాపురం బస్టాప్ వద్ద, వెస్ట్ వెంకటాపురం, భుదేవినగర్, గ్రీన్‌ఫీల్డ్స్, ఇందిరానగర్, రాజీవ్‌నగర్‌లతో పాటు పలు దేవాలయల వద్ద విభిన్న రకాలలో వినయక ప్రతిమలను ప్రతిష్ఠించారు. ఉదయం, సాయత్రం వేళలో నిర్వహకులు ప్రత్యేక పూజలు నిర్వహించుచున్నారు. ప్రతిరోజు స్థానిక భక్తులతో పాటు పలువురు ప్రముఖులు పూజలందుకుంటున్నారు.లంబొదరుడికి ఇష్టమైన ప్రీతికరమైన ఉండ్రాళ్లు, లడ్డులు, మినపవడలు, పులిహోర, కేసరి, పలు రకాల పండ్లలో ప్రతిరోజు నైవేద్యలు సమర్పిస్తున్నారు. 8అడుగుల విగ్రహాలు మొదలుకొని సూమారు 18 అడుగుల ఎత్తుగల విగ్రహాలను వెంకటాపురం డివిజన్ పరిదిలో ప్రతిష్టచేశారు. సాయంత్రం వేళ విద్యుత్ కాంతులు విరజిల్లేల పలు రకాల విద్యుత్‌అలంకరణలు చేశారు. స్థానిక భక్తులతో పాటు పలువురు ప్రముఖులు గణనాథుల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. పలువురు మంటపాల నిర్వహకులు నవరాత్రులలో వివిద రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.



మల్కాజిగిరిలో భారీ గణపతి విగ్రహం

సుభాష్‌నగర్‌లో...

సుభాష్‌నగర్‌లోని ఉజ్జయిని దేవలయ కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 18 అడుగుల వినయక విగ్రహం వెంకటాపురంలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. తిరుమల తిరుపతి దేవస్థాన ఆకారంలో ఏర్పాటుచేసిన మంటపం అహూతులను ఆకట్టుకుంటుంది. ఇక్కడ నవరాత్రులలో పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నదానంతో పలు వినూత్న కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఉజ్జయిని దేవలయ కమిటి సబ్యులు కృష్ణాగౌడ్ తెలిపారు. 20 సంవత్సారాలుగా ఇక్కడ వినాయక విగ్రహం పెడుతున్నామని ప్రతిసారి కంటే బిన్నంగా ఈసారి 18అడుగుల భారి విగ్రహన్ని ఏర్పాటుచేశామని అన్నారు. ఉజ్జయిని కమిటి సబ్యులు నరేశ్, సంతోష్‌గౌడ్, వేణు, మదు తదితరులు పూజలో పాల్గొన్నారు.



పూజలు నిర్వహిస్తున్న భక్తులు

మైనంపల్లి యూత్ ఆద్వర్యంలో..

వెస్ట్ వెంకటాపూర్ పరిదిలో మైనంపల్లి యూత్ ఆద్వర్యంలో భారి వినాయకున్ని ఏర్పాటు చేసినట్లు నిర్వహకులు కుట్టి తెలిపారు. గూలాబి పువ్వు ఆకారంలో వెలసిన మంటపం కాలనీకే మరింత శోభను చేకురుస్తుంది. మైనంపల్లి హనుమంతరావు సహకారంతో ప్రతి సంవత్సరం కాలనీలో వినయక నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 11రోజుల పాటు నిత్య పూజలు నిర్వహించి, 10వ రోజున అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భారి గణనాథున్ని ట్యాంక్ బండ్ వద్ద నిమజ్జనం చేయనున్నట్లు నిర్వహకులు విశాల్,రమన్, అబిషెక్, సాయి, రోహిత్ తదితరులు తెలిపారు.

● మరకత శ్రీలక్ష్మి గణపతి ఆలయంలో...

మరకత శ్రీలక్ష్మి గణపతి దేవాలయంలో నవరాత్రులను అత్యంత వైభంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ సత్యనారయణ శాస్త్రి తెలిపారు. ప్రతిరోజు ఒక రూపంలో ధర్శన మిస్తున్న గణపతి అదివారం రోజున వికట గణపతి రూపంలో ధర్శన మిచ్చారని తెలిపారు. జిల్లేడు, మామిడి పత్రలతో అభిషేకం, అటుకుల లడ్డులు స్వామికి ప్రసాదంగా సమర్పించినట్లు తెలిపారు.

కాలనీలో వెలసిన బాలగణేశ్...

వెంకటాపురం కాలనీలో వెలసిన బాలగణేశ్‌కు కాలనీవాసులు ప్రతిరోజు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. అదివారం రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు నిర్వహకులు అఖిల్, సాత్విక్, అన్విత్, లక్కి, రింకు, దివ్వ తెలిపారు.



శివుడి విగ్రహన్ని ప్రారంభిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

స్వర్గధామంలో శివుని విగ్రహం ప్రారంభం

అల్వాల్ : అల్వాల్‌లోని స్వర్గదాం స్మశాన వాటికలో ఆదివారం 108 అడుగుల ఎత్తైన శివుడి విగ్రహాన్ని మల్కాజిగిరి ఎంపీ మల్లారెడ్డి, ఎమ్మెల్యే చింతల కనకారెడ్డిలు ప్రారభించారు. దేశంలోనే ఎక్కడ లేని విధంగా ఆధునిక వసతులు కలిగిన ఈ స్వర్గదాం స్మశాన వాటికలో శివుడి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్‌మెంబర్ జ్యోతి శ్రీనివాస్‌గౌడ్, కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి, స్వర్గదాం నిర్వాహకులు రజ్వత్‌సింగ్ గులాటి, చింతల శ్రీనివాస్‌రెడ్డి, శ్రీశైలం, అనిల్‌కిషోర్, సురేందర్‌రెడ్డి, మాణిక్యారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, రాజేష్, శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

'ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు హర్షనీయం'



రక్తదాన శిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్సీ రాంచందర్‌రావు

మౌలాలి: పేద ప్రజల ఆరోగ్యం కోసం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం హర్షణీయమని ఎమ్మెల్సీ రాంచందర్‌రావు అన్నారు. ఆదివారం మౌలాలి డివిజన్‌లోని రాయల్ ఫంక్షన్ హాల్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ తిరుమలనగర్, కాప్రా సర్కిల్ టూ వీల్లర్ మెకానిక్ వెల్ఫేర్ అసియేషన్ సంయుక్తంగా నిర్వహించిన ఈ మెగా వైద్య శిబిరాన్ని ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ విచ్చేసి ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో 25 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. 300 మందికి పరీక్షలను నిర్వహించారు. అవసరమైన వారికి మందులను అందజేసి ఆపరేషన్ గురించి ఆసుపత్రికి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ వెల్ఫేర్ ప్రతినిధులు జి.అశోక్‌కుమార్, మహేంద్రచారి, సత్తిబాబు, సలీం, రామ్, సుధాకర్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఇన్నారెడ్డి, శ్రీనివాస్‌రావు, రఫీ,వెంకటేశ్వర్‌రావు, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని రేణుకానగర్ మహిళలు ఆదివారం కేసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. పేద మహిళలకు చీరలు పంఫిణీ చేయాలని కెసిఆర్ చేసిన ప్రకటనకు పాలాభిషేకం చేస్తున్నట్లు మహిళలు చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకురాళ్లు కమలమ్మ, లలిత, సాయమ్మ, శోభా, కవిత, మమత, మీనా, ఆండాలు, ఇతర నాయకురాళ్లు పాల్గొన్నారు. - **నేరేడ్‌మెట్**

గణనాథునికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

అల్వాల్ : గ్రీన్ ఉడ్ కౌంటీ కాలనీలో ఏర్పాటు చేసిన గణనాథునికి మల్కాజిగిరి ఎంపీ మల్లారెడ్డి, ఎమ్మెల్యే చింతల కనకారెడ్డిలు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి, కో ఆప్షన్‌మెంబర్ జ్యోతి శ్రీనివాస్‌గౌడ్, అనిల్‌కిషోర్, చింతల శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు, అమర్‌నాథ్‌రావు, శశికాంత్, వేణుగోపాల్‌రావు, రాజాకిరణ్‌రెడ్డి పాల్గొన్నారు.



పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

జలమయమైన ప్రాంతాల్లో కార్పొరేటర్ పర్యటన

మల్కాజిగిరి : మల్కాజిగిరి ఈస్ట్ ఆనంద్‌బాగ్ పరిధిలో శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి జలమయమైన కాలనీల్లో స్థానిక కార్పొరేటర్ ఆకుల నర్సింగరావు ఆదివారం పర్యటించారు. నాలాలు పరిశీలించి నాలాల నుంచి నీటి ఉధృతి ఏ స్థాయిలో వచ్చిందో అందుకు తగ్గ ఏర్పాట్లు చేసేందుకుగాను అధికారులు సహచరులు, కాలనీ వాసులతో మాట్లాడారు. సత్యరాఘవేంద్ర కాలనీ, సత్తిరెడ్డి నగర్ లలో ఆయన పర్యటించి నిన్నటి వర్షానికి నీట మునిగిన బాధితులను పరామర్శించారు. కార్యక్రమంలో చేగూరి రాంమ్మోహన్, సతీష్, శ్యాం, సరస్వతి తో పాటు నాయకులు నవీన్‌యాదవ్, ఉపేంద్ర, సత్యనారాయణ పాల్గొన్నారు.



నాలాలను పరిశీలిస్తున్న కార్పొరేటర్

బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శిగా పవన్‌రెడ్డి



నియామకపు పత్రాన్ని అందుకుంటున్న పవన్‌రెడ్డి

బోడుప్పల్: మేడ్చల్ జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శిగా బోడుప్పల్‌కు చెందిన సామల పవన్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు రజినీకాంత్‌రెడ్డి చేతుల మీదుగా సామల పవన్‌రెడ్డి నియామకు పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా పవన్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా పరిధిలో బీజేవైఎం విభాగాన్ని బలోపేతం చేసేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. పార్టీ యువజన విభాగంలో ప్రధాన కార్యదర్శి పదవికి ఎంపిక చేయడం సంతోషకరమన్నారు.పార్టీ అధిష్ఠాన వర్గం విశ్వాసాన్ని వమ్ముచేయకుండా పార్టీ కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకెళతామన్నారు. తనకు జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించడంలో కృషి చేసిన జిల్లా నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

'మాజీ సైనికుల సంక్షేమానికి కృషి'



మాట్లాడతున్న మాజీసైనికుల సంఘం అధ్యక్షుడు రంగయ్య

అల్వాల్ : తెలంగాణ రాష్ట్ర మాజీ సైనికుల సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం ఆదివారం అల్వాల్‌లో నిర్వహించారు. అధ్యక్షునిగా రంగయ్యగౌడ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షునిగా మహబూబ్ అలీ, కోశాధికారిగా రమణయ్య, ప్రధాన కార్యదర్శిగా బి.వి. బాబు, సంయుక్త కార్యదర్శిగా కరల్‌సింగ్ తదితరులు ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా రంగయ్యగౌడ్ మాట్లాడుతూ మాజీ సైనికుల హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తామన్నారు.

ఇవేం.. రహదారులు

వికారాబాద్ అర్బన్ : ఇవేం రోడ్లు... ఈ రోడ్లపై ప్రయాణం ఎలా చేస్తున్నారు. వర్ష కాలంలో ప్రజలు ఈ రోడ్లపై ఎలా వెళుతారని జిల్లా కలెక్టర్ దివ్యదేవరాజన్ అధికారులను ప్రశ్నించారు. ఆదివారం వికారాబాద్ పట్టణంలోని శైలజా థియేటర్ రోడ్డు, బస్టాండ్ రోడ్డు, ఫైర్ స్టేషన్ రోడ్లను ఆకస్మికంగా పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్లను చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలో రోడ్లు ఈ విధంగానే ఉంటాయా ఇలా అయితే చాలా కష్టం అంటూ అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. వెంటనే వికారాబాద్ ప్రధాన రోడ్లతో పాటు, అంతర్గతరోడ్ల మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.దీంతో వారు పట్టణంలో జరిగిన శాటిలైట్ పనుల వల్ల రోడ్లు ఇలా పాడయ్యాయని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. అక్కడి నుంచి కలెక్టర్ సాకేత్‌నగర్, కామల్‌నగర్‌లోని పార్కులను పరిశీలించారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ విశ్వనాథం, మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ, వైస్ చైర్మన్ సురేష్, మున్సిపల్ డీఈ సత్యనారాయణరెడ్డి తదితరులు ఉన్నారు.

పంచాయతీలకు విద్యుత్ బిల్లుల షాక్



మోమిన్‌పేట : గ్రామ పంచాయతీలకు విద్యుత్ బిల్లుల షాక్ తగిలింది. ఒక్కో గ్రామ పంచాయతీకి లక్షల రూపాయలలో విద్యుత్ బిల్లులు రావడం వల్ల గ్రామాల సర్పంచులు ఆందోళనకు గురవుతున్నారు. విద్యుత్ శాఖ అధికారులు గ్రామ పంచాయతీలకు లక్షల రూపాయలలో దశల వారీగా బిల్లులు పంపించడంపై ప్రజాప్రతినిధులు తప్పుబడుతున్నారు. గతంలో పీసీ చార్జీల కింద వేల రూపాయలలో ఒక్కొక్క గ్రామ పంచాయతీకి విద్యుత్ బిల్లులు చెల్లించిన అవి ఎక్కడ ఖర్చు చేశారో, ఎక్కడ లెక్క చూపారో అంతు చిక్కడం లేదని సర్పంచులు వాపోతున్నారు. ప్రతి ఏడాది దశల వారిగా విద్యుత్ బిల్లులు చెల్లించాల్సిందేనని విద్యుత్ అధికారులు బిల్లులను లక్షల రూపాయలు పంపిస్తే ఎలా చెల్లించాలి, ఎక్కడి నుంచి తీసుకురావాలని సర్పంచులు పేర్కొంటున్నారు. విద్యుత్ బిల్లులను గ్రామ పంచాయతీలకు పంపించి తమ బాధ్యత అయిపోయిందని బిల్లులు మాత్రం చెల్లించాల్సిందేనేని అధికారులు సూచించడం ఎంత వరకు సమంజసమని వారు ప్రశ్నిస్తున్నారు. మోమిన్‌పేట మండలం ఎన్కెపల్లి గ్రామ పంచాయతీకి మూడు విద్యుత్ మీటర్లు ఉన్నాయి. మొదటి మీటరుకు రూ.7.41లక్షలకు పైగా, రెండవ మీటరుకు రూ.8.27లక్షలకు పైగా, మూడవ మీటరుకు రూ.6.21లక్షలకు పైగా మొత్తం రూ.22.50లక్షలకు పైగా విద్యుత్ బిల్లులు ఒకేసారి పంపించడంతో ఆ గ్రామ సర్పంచ్ బిచ్చమ్మ అమ్మో ఇన్ని రూపాయల విద్యుత్ బిల్లులు వచ్చాయని వాపోయారు. 2006 అక్టోబర్ 30 నుంచి 2017 నాటికి ఈ బిల్లులు అధికారులు పంపించినట్లు తెలుస్తుంది. సర్పంచులకు ఒక్కో పంచాయతీకి లక్షల రూపాయలలో విద్యుత్ బిల్లులు వస్తే ఎలా చెల్లించాలో అర్థం కావడం లేదని సర్పంచులు ఎత్తిచూపుతున్నారు. ఏది ఏమైన విద్యుత్ బిల్లులపై ప్రభుత్వాధికారులు స్పష్టత ఇచ్చి పంచాయతీలపైన భారం తప్పించాలని పలువురు సర్పంచ్‌లు డిమాండ్ చేస్తున్నారు.

ఆత్మరక్షణ కోసమే కరాటే: ఎంపీ



బహుమతులు అందజేస్తున్న ఎంపీ

వికారాబాద్ అర్బన్ : కరాటే అనేది ఆత్మరక్షణ కోసమేనని కొట్లాడడం కోసం కాదని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని సత్యభారతి ఫంక్షన్ హాల్‌లో ఆరవ రాష్ట్ర స్థాయి కరాటే పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిగా హాజరైన ఆయన మాట్లాడుతూ. కరాటేను ప్రతి ఒక్కరూ నేర్చుకోవాలని దాన్ని కేవలం ఆత్మరక్షణ కోసం మాత్రమే వాడలని సూచించారు. అదే విధంగా కరాటే ఒక నిత్య వ్యాయామం లాంటిదని కరాటే నేర్చుకోవడం వల్ల విద్యార్థుల్లో చురుకుధనం పెరుగుతుందన్నారు. అనంతరం గెలుపొందిన వారికి ఎంపీ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ రాంచంద్రారెడ్డి, టీఆర్ఎస్ యువజన విభాగం జిల్లాఉపాధ్యక్షులు నందు, కరాటే కోచ్‌లు పాల్గొన్నారు.

కోరలు.. చాస్తున్న కల్తీ

- బయటి ఆహార పదార్థాలంటేనే జంకే పరిస్థితి
- నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారాలు
- అధికారుల లేమితో తూతూ మంత్రంగా దాడులు
- కఠిన చర్యలు తీసుకుంటేనే ప్రయోజనం



దుకాణంలో కల్తీపై దాడులు నిర్వహిస్తున్న పోలీసులు(ఫైల్)

కొడంగల్: ఎక్కడ చూసినా కల్తీ కల్లోలం రాజ్యమేలుతుంది. డబ్బులిచ్చి మరి అనారోగ్యాన్ని కొనుక్కోవాల్సిన పరిస్థితి. మంచి నూనెతో మొదలుకొని కారంపొడి, ఉప్పు, పాలు, పప్పు, బియ్యం ఇతరాత్ర సరుకులు కల్తీ మయం కావడంతో ప్రజలను అనారోగ్యానికి గురి చేస్తున్నాయి. పస్తులు ఉంటేనే పర్వాలేదు... ఇంటి బయటి ఆహారా పదార్థాలను తిని రోగాలు కొన్ని తెచ్చుకోవద్దనే పరిస్థితి నెలకొంది. జిల్లా పరిధిలో తరచూ పోలీసులు నిర్వహిస్తున్న దాడుల్లో కల్తీ కారం పొడి, కల్తీ నూనె తయారీ, కల్తీ పాలు తదితర వాటిని వెలుగులోకి తీసుకువచ్చారు. పోలీసులతో పాటు టాస్క్‌ఫోర్స్‌అధికారులు హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాల్లో తనిఖీలు నిర్వహించగా కల్తీ బయటపడింది. కొన్ని ఆహారశాలల్లో అపరిశుభ్రత, కల్తీ, ఆరోగ్యానికి హాని కలిగించే రసాయనాలను వినియోగించడం, రోజుల కొద్ది ఆహార పదార్థాలను నిల్వ చేయడం ఆందోళనకు గురి చేస్తుంది. కల్తీ ఆహార పదార్థాలపై కొరడ ఘుళిపించాలని ప్రభుత్వం ఆదేశిస్తున్నా జిల్లాలో ఎక్కడ ఆహార పదార్థాల తనిఖీలు నిర్వహించిన దాఖలాలు లేవు. జిల్లాలో పూర్తి స్థాయిలో అధికారులు లేకపోవడంతో ఇందుకు కారణంగా చెప్పవచ్చును. ఏ ఆహా తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నా జిల్లా గెజిటేడ్ ఆహార తనిఖీ అధికారి నుంచి అనుమతి పత్రాన్ని పొందాలి. అలా అనుమతి పొందిన సంస్థలకే స్థానిక సంస్థలు వ్యాపార నిర్వహణ లైసెన్స్‌లను మంజూర్ చేయాల్సి ఉంటుంది. ఇవేమి పట్టించుకోకుండా జిల్లాలో ఇష్టానుసారంగా ఆహార తయారీ కేంద్రాలు పుట్టుకొస్తున్నాయి. ఆహార తనిఖీ, నియంత్రణ అధికారులు జిల్లాలో తినుబండార కేంద్రాలపై విధిగా తనిఖీలు నిర్వహించాలి. పారిశుధ్య వ్యవస్థ సక్రమంగా ఉందో...లేదో పరిశీలించాల్సి ఉంటుంది. హోటళ్లు, రెస్టారెంట్లలో విధులు నిర్వహించే వారికి అంటువ్యాధులు ఉన్నాయా అన్నది పరిశీలించాలి. వంటకు నాణ్యమైన ఆహార పదార్థాలను వాడుతున్నారో...లేదో తనిఖీ చేయాలి. బయట నుంచి కొనుగోలు చేసే ఆహార పదార్థాలకు సంబంధించిన బిల్లులను పరిశీలించాల్సి ఉంటుంది. ఇవేమి అమలు కాకపోవడం శోచనీయం.

ఇటివల ముఖ్యమంత్రి కేసీఆర్ కల్తీ ఆహార పదార్థాలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించడంతో ఆహార తనిఖీ అధికారులతో కలిసి పోలీసులు తినుబండరాల దుకాణాలపై దాడులు నిర్వహించారు.

అధికారుల పరిస్థితి ఇదీ..

జిల్లాకు ఒక గెజిటెట్ ఆహార నియంత్రణ అధికారి ఉండాలి. ఇద్దరు ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌లు, ఇద్దరు అటెండర్‌లు, ఒక క్లర్క్ అవసరం. పూర్తి స్థాయిలో గెటిజెట్ ఆహార నియంత్రణ అధికారి, ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌లు లేదు. ఇద్దరు అటెండర్‌లు, ఒక క్లర్క్ మాత్రమే ఉండటంతో ఇబ్బందులు తప్పడం లేదు.

మళ్లీ, మళ్లీ తప్పిదాలు...

ఇటీవల పోలీసులు, ఆహార తనిఖీ అధికారులు జరిపిన దాడుల్లో ప్రముఖ హోటళ్లు, బార్ అండ్ రెస్టారెంట్‌లలో మాంసాన్ని రోజుల తరబడి ఫ్రిజ్‌లో నిల్వ ఉంచడం వెలుగు చూసింది. ఆయా తినుబండార కేంద్రాలపై కేసులు నమోదు చేసి అంతటితో వదిలేశారు. తరచూ అప్పుడప్పుడు తనిఖీలు నిర్వహించినా మళ్లీ నిల్వ చేసిన కుళ్లిన మాంసాన్నే హోటళ్ల నిర్వహకులు వినియోగదారులకు వండి వడ్డిస్తుండటం వ్యవస్థ పరిస్థితికి అద్దం పడుతోంది.

దాడులు నిర్వహిస్తున్నాం...



ప్రభుత్వం ఆహార పదార్థాల కల్తీని తీవ్రంగా పరిగణిస్తుంది. ఆహార పదార్థాల తయారీల్లో వినియోగిస్తున్న కల్తీ, నాసిరకపు వస్తువులపై ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహిస్తున్నాం. నాసిరకపు ఆహార పదార్థాలపై ఉమ్మడి జిల్లాల ఆహార నియంత్రణ అధికారి సహాకారంతో తనిఖీలు నిర్వహిస్తున్నాం.

దాస్రు, ఎస్సై, కొడంగల్

గణనాథుడికి నీటి కష్టాలు



తాండూరులో ప్రతిష్టించిన వినాయకుడు

తాండూరు : విఘ్నేశ్వరుడికి నీటి కష్టాలు ఎదురవుతున్నాయి. ఇదేమిటనుకుంటున్నారా...ఈ ఏడాది సరైన వర్షాలు కురియకపోవడంతో వాగుల్లో నీరు లేవు. గణపయ్యను నిమజ్జనం చేసేందుకు సరిపడేంతగా నీరు లేకపోవడం ఆందోళనకు గురిచేస్తుంది. ప్రస్తుతం వర్షాభావం కారణంగా వాగుల్లోకి, చెరువుల్లోకి నీరు రాలేదు. ఐదు అడుగులు, అంతకుమించి ఎత్తు ఉన్న విగ్రహాలను కోకట్ కాగ్నానదిలో నిమజ్జనం చేస్తారు. చిన్న విగ్రహాలను పట్టణ సమీపంలోని కాగ్నానదిలో చెరువుల్లో నిమజ్జనం చేశారు. ప్రస్తుతానికి నీరు లేకపోవడంతో నిమజ్జన సమయానికి వర్షం కురవాలని భక్తులు కోరుతున్నారు. గతేడాది నీరు సరిపడా ఉన్నాయి. ఈ ఏడాది నీరు లేకపోవడంతో ప్రత్యమ్నాయంగా కోట్‌పల్లి ప్రాజెక్టు నీరును వదిలేందుకు అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇందుకు అనుగుణంగా ఇరిగేషన్, మున్సిపల్, పంచాయతీరాజ్, పోలీసు శాఖలు సమన్వయంగా ఈ చర్యలవైపు అడుగులు వేయడానికి 24 గంటల సమయం మాత్రమే ఉంది. గతంలో జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించి నీటి అవసరాన్ని గుర్తించేవారు. మూడు రోజుల వరకు నీటి విషయాలను అధికారయంత్రాంగం గుర్తించలేదు. తాండూరు పట్టణంలో 250కి పైగా పెద్ద, చిన్న వినాయకులు ప్రతిష్టించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ప్రతిష్టించిన 5 రోజులకు నిమజ్జనాన్ని చేయడం ఆనవాయితి. ఆనవాయితి ప్రకారం ఐదో రోజు ఈనెల 29న యాలాల మండల పరిధిలోని కోకట్ కాగ్నానదిలో నిమజ్జనం చేయనున్నారు. నిమజ్జనానికి ఇంకా ఒకేరోజు గడువు మాత్రమే ఉన్నా నదిలో గణనాథులు మునిగేంత నీళ్లు లేవు. కోకట్ ప్రాజెక్టు నీటిని వదిలితే కాగ్నా నదిలోకి నీరు వస్తాయని వినాయక ఉత్సవ నిర్వహకులు మంత్రి మహేందర్‌రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. దీంతో మంత్రి మహేందర్ రెడ్డి ఇరిగేషన్ అధికారులకు ఫోన్ చేసి కోట్‌పల్లి ప్రాజెక్టు నీటిని వదలాలని ఆదేశించారు. కోట్‌పల్లి ప్రాజెక్టులో 7ఫీట్ల నీరు మాత్రమే ఉంది. ఈ నీరుకాగ్నానదిలో వచ్చేందుకు రెండు రోజుల వరకు సమయం పడుతుంది. నిమజ్జనం నాటికి కోకట్ కాగ్నాలో నీరు చేరే అవకాశం పెద్దగా కనిపించడం లేదు.



గతేడాది కోకట్ కాగ్నానదిలో వినాయ నిమజ్జనం(ఫైల్)

గ్రామపంచాయతీ అభ్యంతరం...

ఈ సారి కోకట్ కాగ్నా నదిలో వినాయకుల నిమజ్జనానికి ఆ గ్రామ పంచాయతీ అభ్యంతరం చెప్పింది. నిమజ్జనం తర్వాత పూర్తిస్థాయిలో నదిలో స్టీలు, మట్టిని తొలగిస్తామని హిందూ ఉత్సవ కేంద్ర సమితి ప్రతినిధుల హామీతో కోకట్ గ్రామపంచాయతీ కాగ్నా నదిలో నిమజ్జనానికి అంగీకరించింది.

మర్పల్లిలో ఏడీఏ కార్యాలయం

- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

(ఆంధ్రజ్యోతి, వికారాబాద్) క్షేత్ర స్థాయిలో వ్యవసాయ విస్తీర్ణ, మండల వ్యవసాయాధికారులను నియమించిన ప్రభుత్వం అన్నదాతలకు మెరుగైన సేవలు మరింత విస్తృత పరిచేందుకు వ్యవసాయ శాఖలో పునర్వ్యవస్థీకరణకు శ్రీకారం చుట్టింది. కొత్తగా మండల వ్యవసాయాధికారులు, విస్తీర్ణాధికారులను నియమించిన ప్రభుత్వం జిల్లాలో కొత్తగా ఒక వ్యవసాయ డివిజన్ ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకుంది.శాఖాపరంగా పర్యవేక్షణ పెంచేందుకు వికారాబాద్ జిల్లాలో ఒక అసిస్టెంట్ డైరెక్టర్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వచ్చే ఏడాది ఖరీఫ్ సీజన్ నుంచి ఎకరాకు రూ.4 వేల ఆర్థిక సహాయం అన్నదాతలకు అందజేస్తామంటూ ప్రభుత్వం ప్రకటించింది. ఖరీఫ్, రబీ సీజన్లకు కలిపి ఒక ఎకరాకు మొత్తం రూ.8 వేల ఆర్థిక సహాయం చేయనున్నట్లు ప్రకటించిన ప్రభుత్వం .. వాస్తవ సాగు పరిస్థితులను అధ్యయనం చేసేందుకు రైతు సమగ్ర సర్వే కూడా నిర్వహించింది. సాగు భూముల విస్తీర్ణం లెక్కలు తీసింది. పర్యవేక్షణ పటిష్టవంతంగా ఉండేందుకు వీలుగా అధికారుల సంఖ్య పెంచాలని నిర్ణయించిన ప్రభుత్వం అందుకనుణంగా చర్యలు చేపట్టింది. వికారాబాద్ జిల్లాలో వికారాబాద్, తాండూరు, పరిగి, కొడంగల్ నియోజకవర్గాల్లో అసిస్టెంట్ డైరెక్టర్ల కార్యాలయాలు ఉన్నాయి. మర్పల్లిలో ఏర్పాటు కాబోయే అసిస్టెంట్ డైరెక్టర్ కార్యాలయం పరిధిలో మోమిన్‌పేట, మర్పల్లి, బంట్వారం, కోట్‌పల్లి మండలాలు రానున్నట్లు తెలిసింది. ఇదిలా ఉంటే, ఇంతకు ముందు మర్పల్లి, ధారూరులలో ఏడీఏ కార్యాలయాలు ఉండేవి. అయితే అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఒక వ్యవసాయ డివిజన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో మర్పల్లి, ధారూరులోని ఏడీఏ కార్యాలయాలను ఎత్తేశారు. అయితే వికారాబాద్ ఏడీఏ పరిధిలో వికారాబాద్, ధారూరు, మోమిన్‌పేట, బంట్వారం, మర్పల్లి, నవాబుపేట, కోట్‌పల్లి మండలాలు ఉండడంతో పర్యవేక్షణ ఇబ్బందికరంగా మారింది. మర్పల్లి ఏడీఏ బాధ్యతలను జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం ఏడీఏకు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా సత్యనారాయణ

శామీర్‌పేట: శామీర్‌పేట గ్రామ కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం నూతన అధ్యక్షుడిగా సత్యనారాయణగౌడ్ ఎన్నికయ్యారు. ఆదివారం శామీర్‌పేటలో కల్లు గీత పారిశ్రామిక సహాకార సంఘం సభ్యులు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆ సంఘం ఉపాధ్యక్షుడిగా బత్తిని క్రిష్ణాగౌడ్, వి. గణేశ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా బండి శ్రీరాములుగౌడ్, సహయ కార్యదర్శిగా దేశం పవన్‌గౌడ్, కోశాధికారిగా బత్తిని వెంకటేశ్‌గౌడ్, కార్యవర్గ సభ్యులుగా దేశం అనిల్‌గౌడ్, దేశం శ్రీకాంత్‌గౌడ్, తూంకుంట బాలక్రిష్ణగౌడ్, గుల్యాగారి నాగరాజుగౌడ్‌లను సంఘం సభ్యులుగా ఎన్నుకున్నారు.

మినీ స్టేడియానికి మోక్షమెప్పుడో?

మేడ్చల్: పాలకుల నిర్లక్ష్యంతో మేడ్చల్‌లో మినీ స్టేడియం శిధిలావస్థకు చేరిన విషయం విదితమే. ప్రస్తుతం మినీస్టేడియం అభివృద్ధికి ప్రభుత్వం రూ.40 లక్షలు కేటాయించింది. ఈ నెల 24న ఎంపీ మల్లారెడ్డి, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి స్టేడియం మిగులు పనులకు శంకుస్థాపన చేశారు. మేడ్చల్ మినీస్టేడియం నిర్మాణం దాదాపుగా 20 ఏళ్లుగా సాగుతూ క్రీడాకారులకు అందుబాటులోకి రాకపోయింది. మేడ్చల్ చెక్‌పోస్టు పారిశ్రామిక ప్రాంతంలో దేవేందర్‌గౌడ్ మంత్రిగా ఉన్న సమయంలో మినీ స్టేడియం నిర్మాణం ప్రారంభమైంది. క్రీడా స్టేడియం నిర్మాణం ప్రారంభమై దాదాపు 20 ఏళ్లు గడుస్తున్నా ఇప్పటికీ క్రీడాకారులకు అందుబాటులో రాకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిలువుటద్దం పడుతున్నది. మేడ్చల్ పట్టణంతో పాటు గ్రామీణ యువకులకు అందుబాటులో ఉండే విధంగా అప్పట్లో ఈ మినీ స్టేడియం నిర్మాణంను ప్రారంభించారు. స్టేడియం నిర్మాణం అసంపూర్తిగా వదిలివేయడంతో ప్రస్తుతం స్టేడియం పూర్తిగా ముళ్ల చెట్లతో నిండిపోయింది. అందులోని గదులు అసాంఘీక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి. స్టేడియం చుట్టూ ప్రహారి కూడా లేకపోవడతో సమీపంలోని పరిశ్రమల వారు వ్యర్థాన్ని ఇక్కడే డంప్ చేస్తున్నారు. దీంతో స్టేడియం పూర్తిగా శిధిలావస్థలోకి చేరుకుంది. అప్పటి పాలకులు ముందు చూపు లేకుండా స్టేడియంను పారిశ్రామిక వాడలో నిర్మించారనే విమర్శలున్నాయి. దీంతో పాటు ప్రస్తుత పాలకులు స్టేడియం నిర్మాణంను పూర్తి చేసి క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకురాకపోవడంపై కూడా విమర్శలున్నాయి. పాలకుల అసంపూర్తి నిర్ణయాలతో ప్రజాధనం వృధా అవుతున్నదనే విమర్శలు కూడా ఉన్నాయి. కొన్నేళ్లుగా మేడ్చల్ మినీస్టేడియం క్రీడాకారులకు అందుబాటులోకి రాకపోవడంతో క్రీడాకారులకు ఆట స్థలం అందుబాటులో లేక క్రీడలకు దూరమవుతున్నామని యువకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కలెక్టర్ ఎం.వి రెడ్డి జిల్లాల్లో ఉన్న మినీస్టేడియాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించడంతో మేడ్చల్ మినీ స్టేడియం అభివృద్ధికి క్రీడల శాఖ నుండి రూ.40 లక్షల నిధులు కేటాయించారు. స్టేడియంను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు కేటాయించిన నిధులు సరిపోకపోతే మరిన్ని నిధులు ఇస్తామని మిగులు పనులకు శంకుస్థాపన చేసిన ఎంపీ, ఎమ్మెల్యేలు హామీ ఇచ్చారు. స్టేడియంలో అత్యాధునిక జిమ్‌ను నిర్మించాలని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఎంపీని కోరారు. ఇవన్ని జరిగితే స్టేడియం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెంది క్రీడాకారులకు అందుబాటులోకి వస్తుంది. గతంలో మాదిరిగా పనులు ప్రారంభించి అసంపూర్తిగా వదిలివేయకుండా పూర్తిస్థాయిలో పనులను చేపట్టి స్టేడియంను అందుబాటులోకి తీసుకురావాలని క్రీడాకారులు కోరుతున్నారు.



శంకుస్థాపన చేస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే తదితరులు (ఫైల్)

ప్రతి ఒక్కరూ భక్తిభావాన్ని అలవర్చుకోవాలి



పూజలు నిర్వహిస్తున్న ఎంపీ మల్లారెడ్డి

మేడ్చల్ రూరల్: ప్రతి ఒక్కరు భక్తిభావంతో ముందుకుసాగుతూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు చామకూర మల్లారెడ్డి కోరారు. ఆదివారం మండలంలోని గుండ్లపోచంపల్లి గ్రామానికి అనుబంధ గ్రామమైన మైసమ్మగూడ పరిధిలో గల అపర్ణకానోపి కాలనీలో నెలకొల్పిన గణేష్ మండపం వద్ద ఎంపీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు ఎంపీ మల్లారెడ్డికి ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను మత సామరస్యాలకతీతంగా నిర్వహించుకోవాలన్నారు. కార్యక్రమంలో కాలనీవాసులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అలాగే మేడ్చల్ మండలం గిర్మాపూర్ గ్రామంలో వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన గణేష్ మండపం వద్ద గ్రామ యువకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మేడ్చల్‌లో..

మేడ్చల్: వినాయకచవితి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రాజబొల్లారం గ్రామానికి అనుబంధ గ్రామమైన అక్బర్జాపూటలో సర్పంచ్ దేశం నారాయణగౌడ్ ఆధ్వర్యంలో హనుమాన్ దేవాలయంలో గణపతి హోమం నిర్వహించి అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

శామీర్‌పేట మండలంలో..

శామీర్‌పేట రూరల్: మండలంలో ఉద్దెమర్రి గ్రామంలోని ఉమావెంకట్రామ్‌రెడ్డి కాలనీలో యువసేనా యూత్ ఆధ్వర్యంలో వినాయకుడికి పూజలను ఘనంగా నిర్వహించారు. వీరస్వామి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. నిత్యం వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటేష్, నరేష్, రాజు, స్వామి, శ్రీశైలం, బాస్కర్, బాల్‌రాజ్, అజయ్, జహంగీర్, శ్రీకాంత్, వెంకటేష్, నాగేష్ పాల్గొన్నారు.

శామీర్‌పేట్‌లో..

శామీర్‌పేట: చెరువు నీటిలో మట్టి వినాయకులను నిమజ్జనం చేసినట్లయితే పర్యావరణానికి ముప్పు ఉండదని సర్పంచ్ ఎద్దు నాగేశ్ అన్నారు. మండలంలోని తూంకుంట సర్పంచ్ ఎద్దు నాగేశ్ వినాయక విగ్రహాలను ఆదివారం శామీర్‌పేట పెద్ద చెరువులో నిమజ్జనం చేశారు.



పూజల్లో పాల్గొన్న యూత్ సభ్యులు



హోమం నిర్వహిస్తున్న వేద పండితులు



చెరువులో నిమజ్జనం చేస్తున్న భక్తులు

'మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలి'

● రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యదర్శి రాగజ్యోతి



సంతకాలు సేకరిస్తున్న మహిళా కాంగ్రెస్ నాయకులు

మేడ్చల్ రూరల్: మహిళల సంక్షేమం కోసం 33 శాతం రిజర్వేషన్ ప్రవేశపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం పై వత్తిడి తీసుకురావటానికి మహిళలతో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపడుతున్నామని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యదర్శి చిట్టిమిల్ల రాగజ్యోతి అన్నారు. ఆదవారం మండలంలోని ఎల్లంపేట గ్రామంలో కాంగ్రెస్ నాయకులు సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మహిళ సంక్షేమం కోసం మాట్లాడే హక్కు కేంద్ర ప్రభుత్వానికి లేదన్నారు. మహిళాసాధికార రిజర్వేషన్‌తోనే సాధ్యమవుతుందన్న విషయం కేంద్ర ప్రభుత్వం విస్మరిస్తున్నదన్నారు. కేవలం నామ మాత్రపు చట్టాలను తీసుకొచ్చి మహిళలను మభ్యపెడుతున్నారే తప్ప మహిళలకు అవసరపడే సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టడం లేదని ఆరోపించారు. మహిళలకు పూర్తి స్థాయిలో 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ చట్టాన్ని తీసుకురావటానికి పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టేందుకు ఈ సంతకాల సేకరణ చేపట్టామని తెలిపారు. ఊరూరు తిరిగి మహిళలతో సంతకాలు తీసుకుని వాటిని కేంద్ర ప్రభుత్వానికి సమర్పించనున్నామన్నారు. కార్యక్రమంలో నాగరాజుగౌడ్, బాలేష, శ్రీనివాస్‌గౌడ్, లత, ముత్యాలు, రోజారాణి, లనిత, పద్మా, దీపిక, నాగలక్ష్మీ, రజిత, కళావతి, మోహిని పాల్గొన్నారు.

'నిమజ్జనాన్ని శాంతియుతంగా నిర్వహించాలి'



సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌స్పెక్టర్ భాస్కర్‌రెడ్డి

శామీర్‌పేట: ఎలాంటి గొడవలు, ఘర్షణలు లేకుండా భక్తిశ్రద్దలతో, శాంతియుతంగా గణేశ్ నిమజ్జనాన్ని జరుపుకోవాలని ఇన్‌స్పెక్టర్ భాస్కర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని అలియాబాద్ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గౌరికుమారి అధ్యక్షతన వినాయక మండపాల, గణేశ్ ఉత్సవాల నిర్వహాకులు తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యల పట్ల అవగాహన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఇన్‌స్పెక్టర్ భాస్కర్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ చెరువుల్లో గణేశ్ విగ్రహాలను నిమజ్జనంలో డిజే పెట్టకూడదని, ఎవరైన పెట్టినా, ప్రోత్సహించినా చట్టపరంగా కఠిన చర్యలను తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అలాగే మద్యం సేవించి గొడవలు, ఘర్షణలకు పాల్పడినా వారిపై కఠిన చర్యలను తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లోని గణేశ్ మండపాల వద్ద ఉత్సవాల నిర్వాహాకులకు పోలీసులు జారీ చేసిన సూచనలు, సలహాలు, ఆదేశాలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. వినాయక విగ్రహాలను భక్తి శ్రద్ధలతో ప్రశాంతంగా తీసుకెళ్ళి చెరువు నీటిలో నిమజ్జనం చేయాలని ఇన్‌స్పెక్టర్ ఉత్సవాల నిర్వాహకులకు సూచించారు. సర్పంచ్ గౌరికుమారి మాట్లాడుతూ గ్రామంలో గణేశ్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ హృదయ్‌కుమార్, ఉపసర్పంచ్ క్రిష్ణారెడ్డి, వార్డుసభ్యులు, గణేశ్ ఉత్సవాల అర్గనైజర్లు ఉన్నారు.

విశ్వబ్రాహ్మణుల నూతన కమిటీ ఎన్నిక

శామీర్‌పేట రూరల్: మండలంలోని జగ్గన్‌గూడ గ్రామంలో విశ్వబ్రాహ్మణుల నూతన కమిటీని మండల విశ్వబ్రాహ్మణుల సంఘం అధ్యక్షుడు వీరబ్రహ్మేంద్రచారి ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎం.నర్సింహ్మాచారి, ఉపాధ్యక్షుడిగా ప్రశాంత్‌చారి, ప్రధానకార్యదర్శి సురేందర్‌చారి, కార్యవర్గ సభ్యులుగా అజయ్‌చారి, రాజుచారి, భానుచారి, సంతోష్‌చారిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో బాల్‌రామ్‌చారి, విష్ణుచారి, నాగరాజుచారి, నర్సింహ్మాచారి, శ్రీనివాస్‌చారి, కెకె.చారి తదితరులు పాల్గొన్నారు.

కుమ్మరి సంఘం కార్యవర్గం ఎన్నిక

ఘట్‌కేసర్: ఘట్‌కేసర్ మండల కుమ్మరి సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ఆ సంఘం ప్రధాన కార్యదర్శి నాంపల్లి సంతోష్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. మండల అధ్యక్షుడిగా రాదారం శ్రీశైలం, ఉపాధ్యాక్షులుగా కె రాజశేఖర్, ఎన్. సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శులుగా శేట్టిపల్లి ముత్యం. అర్ నర్సింహ, రాజ్‌కుమార్, కార్యనిర్వాహక కార్యదర్శిగా కోటమర్తి శ్రీనివాస్, కోశాధికారిగా వీరేషం, ప్రచార కార్యదర్శులుగా సాయికిరణ్, అర్ రాజేష్, ఎం చైతన్య కుమార్, గౌరవ అధ్యక్షులుగా ఎం నర్సింహ, ముఖ్య సలహాదారులగా హరిశంకర్, సదానంద్ నియమితులయ్యారు.

తెగుళ్ల బారిన వరిపైర్లు

- సలహాలు, సూచనలు ఇవ్వడంలో విఫలమైన వ్యవసాయాధికారులు
- తోచిన మందులు తెచ్చి పిచికారి చేసుకుంటున్న రైతులు

ఘట్‌కేసర్: ఘట్‌కేసర్ మండలంలో వరిపైరు తెగుళ్ల బారిన పడి పాడవుతోంది. ఈ యేడాది జూన్ మొదటి వారంలోనే వర్షాలు ప్రారంభం కావడంతో రైతులు వరిసాగు కోసం పెద్ద ఎత్తున్న నార్లు పోసుకున్నారు. జులైలో వర్షాలు ముఖం చాటేయడంతో తీవ్ర అయోమయానికి గురైన రైతులు ఆగస్టులో రెండు వర్షాలు సంవృద్ధిగా కురవడంతో వరిసాగు చేశారు. మండలం వ్యాప్తంగా 1200 హెక్టార్లలో వరిసాగు చేసినట్లుగా వ్యవసాయ అధికారుల లెక్కలు చెప్పుతున్నాయి. అనధికారికంగా వరిసాగు ఇంకా ఎక్కువ మొత్తంలోనే ఉంటుందని అంచనా. నాటిన వరిపైరు 20 నుంచి నెల రోజులు కావడంతో పైర్లకు పలు రకాల తెగుళ్ళు సోకాయి. చందుపట్లగూడ, ఎన్ఎఫ్‌సీనగర్, కొర్రెముల, వెంకటాపూర్ తదితర గ్రామాలలో వరిపైర్లకు నట్ట పిప్పి సోకి వరి కర్రలు చనిపోతున్నాయి. అలాగే పలు చోట్ల పైర్ల కొనలన్ని ఎండిపోతున్నాయి. రైతులకు సరైన అవగాహన కల్పించే అధికారులు కరువు అవడంతో ఎవరు ఏ మందు చెప్పితే ఆ మందులను తీసుకొచ్చి పిచికారి చేస్తున్నారు. అధికారులు పత్తాలేకుండా పోయారని పైర్లన్ని కళ్ల ముందే నాశనం అవుతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. మండల పరిధిలోని మూసీ పరివాహక ప్రాంతాలలో పంటలకు తెగుళ్ళు అధికంగా సోకాయి. దీనికి ప్రధాన కారణం మూసీ మురుగునీటిలో విషరసాయన జలాలు కలువడం వల్ల పైర్లు ప్రారంభం నుంచి కోసే వరకు తెగుళ్ళు సోకుతుంటాయి. వ్యవసాయ అధికారులు సకాలంలో గుర్తించి రైతులకు సూచనలు, సలహాలు ఇవ్వడంలో విఫలమయ్యారనే విమర్శలు ఉన్నాయి. ఈ విషయమై మండల వ్యవసాయ అధికారి శ్రీవాణిని ఆంధ్రజ్యోతి వివరణ కొరగా మండల పరిధిలోని మాదారం గ్రామంలో పాంపోడ తెగుళ్ళు సోకాయని రైతులకు సలహాలు ఇచ్చామని వివరించారు.



తెగుళ్ళు సోకి కొనలు ఎండిపోయిన వరి పైరు


మధ్యలో కర్రలు చనిపోతున్నాయి



మద్య మద్యలో వరికర్రలు చనిపోతున్నాయి. ఏదులాబాద్‌కు చెందిన ఓ రైతు సూచించినట్లుగా మందు పిచికారి చేయించాను. మరో రైతు వచ్చి ఈ సమస్య గుళికలు వేస్తేనే పరిష్కారం అవుతుందని అధికారుల సలహాలు మాత్రం కరువయ్యాయి.

-రూప్‌సింగ్‌నాయక్, కౌలు రైతు, ఫకీర్‌టెక్యా

కర్రల కొనలు ఎండిపోతున్నాయి



నేను నాలుగు ఎకరాలను కౌలుకు తీసుకున్నాను. అందులో మూడున్నర ఎకరాలలో వరిసాగు చేస్తున్నా. వరిపైరుకు కొనలు ఎండిపోయి తెల్లగా మారుతున్నాయి. ఏమి మందులు వాడాలో తెలియడం లేదు.

-చంద్రయ్య, కౌలు రైతు, ఎన్ఎఫ్‌సినగర్

ప్రశాంతంగా టీఎస్‌పీఎస్సీ పరీక్షలు



ఢిల్లీ నుంచి పరీక్ష రాయడానికి వచ్చిన సంజయ్

ఘట్‌కేసర్ రూరల్: మండలంలోని టీఎస్‌పీఎస్‌సీ పరీక్షలు (ఎఈఈ) ఆదివారం ప్రశాంతంగా ముగిశాయి. మండలంలోని ఏదులాబాద్‌లో గల కృష్ణమూర్తి ఇంజనీరింగ్ కళాశాల, మెగా కళాశాల, అవుశాపూర్‌లో గల అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాల, వీబీఐటీ కళాశాల, యంనంపేట్‌లో గల శ్రీనిధి ఇంజనీరింగ్ కళాశాల, చౌదరిగూడలోని ప్రిన్సిటన్ కళాశాలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి 5.30 గంటల వరకు పరీక్షలు నిర్వహించారు. మొత్తం ఆరు పరీక్ష కేంద్రాలలో అయిదువేల ఆరు వందల ఎనిమిది మంది అభ్యర్థులకు గాను 2,760 మంది మాత్రమే హాజరై పరీక్షలు రాశారు. పరీక్ష కేంద్రాల వద్ద ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. మండలంలోని ఏదులాబాద్ మెగా ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన పరీక్షలకు సంజయ్ అనే వ్యక్తి ఢిల్లీ నుంచి వచ్చాడు. ఈ పరీక్షలకు తహసీల్దారు రాజేశ్వర్‌రెడ్డి లైసన్ అఫీసర్‌గా వ్యవహరించి పరీక్ష కేంద్రాలను సందర్శించి పరిశీలించారు.

మొక్కల సంరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత



దమ్మాయిగూడలో మొక్కలు నాటుతున్న సర్పంచ్ అనూరాధ

కీసర: నాటిన మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని దమ్మాయిగూడ సర్పంచ్ పాండాల అనూరాధ యాదగిరిగౌడ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని దమ్మాయిగూడ గ్రామంలోని క్రాంతి నవోదయ సైనిక్ స్కూల్ ఆధ్వర్యంలో గ్రామంలో పలు కాలనీలలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు శ్రీహరిగౌడ్, భాస్కర్ గౌడ్, క్రాంతి సంస్థ ఆధ్యక్షుడు మనోహర్ రెడ్డి, ప్రిన్స్‌పాల్ కళ్యాణి, డైరెక్టర్ పిఎస్‌రెడ్డి, లావణ్య, సిబ్బంది పాల్గొన్నారు.

పలుచోట్ల అన్నదానం..



లక్ష్మీ నర్సింహ కాలనీలో అన్నదానం చేస్తున్న నాయకులు

ఘట్‌కేసర్: మండలంలోని పలు గ్రామాలలో ఆదివారం వినాయక మంటపాల వద్ద అన్నదాన కార్యక్రమా లు నిర్వహించారు. మండల పరిధిలోని అన్నోజిగూడ లక్ష్మీనర్సింహ కాలనీలో శివయువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బోయపల్లి కొండల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమంతో అనేక మందికి ఉపాధి లభించడంతోపాటు పేదల ఆకలి తీరుతుందన్నారు. చందుపట్లగూడ గ్రామంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని స్థానిక పంచాయతీ సభ్యుడు రాంపల్లి శ్రీకాంత్ ప్రారంభించారు. కార్యక్రమంలో జగన్‌మోహన్‌రెడ్డి, బోయపల్లి సత్తిరెడ్డి, కనకేష్, లక్ష్మన్, శ్రీనివాస్, గణేష్, వినోద్, రవి, మధుసుదన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, రవికాంత్‌రెడ్డి, హరికిషన్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీధర్ పాల్గొన్నారు.

రైతు కమిటీలను పకడ్బందీగా ఏర్పాటు చేయాలి

- వ్యవసాయాధికారుల సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



వ్యవసాయాధికారులతో సమీక్షా సమావేశంలో చర్చిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఘట్‌కేసర్ రూరల్: గ్రామాలలో రైతు కమిటీలను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని మేడ్చల్ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి వ్యవసాయాధికారులను ఆదేశించారు. మండలంలోని ప్రతాప్‌సింగారంలో ఎమ్మెల్యే నివాసంలో ఆదివారం వ్యవసాయ అధికారులు, టీఆర్ఎస్ మండల అధ్యక్షులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు సమగ్ర సర్వే వివరాలను సవివరంగా పొందుపరుచాలని ఆదేశించారు. వచ్చేనెల 1 నుంచి 9 వరకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు గ్రామాలలో రైతు కమిటీలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. రైతు కమిటీలలో రైతులను సభ్యులుగా నమోదు చేయించాలని, 15 మంది రైతులను రైతు సమన్వయకర్తలకుగా గుర్తించి కమిటీలుగా ఏర్పాటు చేయాలన్నారు. 10 నుంచి 15 వరకు మండల రైతు కమిటీలను వేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బండారి శ్రీనివాస్‌గౌడ్, జడ్పీటీసీ మంద సంజీవరెడ్డి, ఎడిఎ శోభరాణి, ఏవోలు శ్రీవాణి, కవిత, శైలజ, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బోయపల్లి కొండల్‌రెడ్డి, రవికాంత్, విష్ణు, భాస్కర్‌యాదవ్, సింగిల్ విండో డైరెక్టర్ బొక్క ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.


'ఆధ్యాత్మిక ధోరణితో ముందుకు సాగాలి'



చంద్రారెడ్డిని సన్మానించిన నాయకులు

కీసర: ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక ధోరణితో ముందుకు సాగాలని జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కొంకట్ల చంద్రారెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని నాగారం గ్రామంలోని రాజ్‌సుఖ్‌నగర్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుడిని ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను కాలనీ వాసులు ఆయనను శాలువతో ఘనంగా సత్కారించారు. కార్యక్రమంలో వార్డు సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు సంజీవ, చంద్రయాదవ్, సురేష్, బిక్షపతి పాల్గొన్నారు.

నోళ్లు తెరచిన మ్యాన్‌హోల్స్



కీసరలోని సిద్ధార్థ స్కూల్ వద్ద ప్రమాదకరంగా మ్యాన్‌హోల్

కీసర: మ్యాన్‌హోల్స్ మూతలు పగిలి పలు ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకునే నాథుడే లేకుండా పోయారు. స్థానిక ప్రజాప్రతినిధులకు, అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయిందని ప్రజలు వాపోతున్నారు. మండల కేంద్రం కీసర గ్రామంలోని సిద్ధార్థ స్కూల్ వద్ద కొంత కాలం కిందట పంచాయతీ నిధులతో అంతర్గత మురుగుకాలువ పనులు చేశారు. పనులు పూర్తి అయిన కొన్నాళ్లకే మ్యాన్‌హోల్స్ పూర్తిగా పగిలిపోయాయి. మ్యాన్‌హోల్స్ పైన మూతలు అమర్చాలని స్థానిక కాలనీ వాసులు పంచాయతీ పాలకులకు, అధికారులు కొంత కాలంగా ఫిర్యాదు చేస్తున్నా పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా మ్యాన్‌హోల్ పక్కనే దాదాపు ఐదువందల మంది వరకు చదువుకే పాఠశాల ఉంది. ఆ దారిగుండా రాకపోకలు సాగించే ద్విచక్ర వాహనాదారులు తెరుచుకున్న మ్యాన్‌హోల్‌లో పడి తీవ్ర గాయాలు అయ్యాయని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల రెండు రోజుల క్రితం గుంతలో కారు ఇరుక్కుపోయి బంపర్ చెడిపోవడంతో, తిరిగి వేల రూపాయాలు వెచ్చించి కారుకు మరమ్మతులు చేయించుకోవాల్సి వచ్చిందని ఓ నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి ఆవేదనను వెలబుచ్చుకున్నాడు.మూతలు లేని మ్యాన్‌హోల్స్ వల్ల పాఠశాల విద్యార్థులకు జరగరానిది జరిగే బాధ్యులు ఎవ్వరని కాలనీ వాసులు పాలకులను, అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఇప్పిటికైనా ఉన్నత అధికారులు స్పందించి నోళ్లు తెరచిన మ్యాన్‌హోల్స్‌కు వెంటనే మరమ్మత్తులు జరిపి ప్రమాదాలను అరికట్టాలని కాలనీ వాసులు ఈ సందర్భంగా కోరుకుంటున్నారు.

- 31న జిల్లాలో భారీగా బైక్‌ర్యాలీలు
- సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినం
- కలెక్టరేట్ ముట్టడి, నల్లబ్యాడ్జీలతో నిరసన

సీపీఎస్ రద్దుకు మరో ఉద్యమం

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్) : సీపీఎస్ రద్దు కోసం ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు మరో ఉద్యమానికి సిద్ధమయ్యాయి. కంట్రిబ్యూటరీ(సీపీఎస్) పెన్షన్ పథకం రద్దుచేసి పాత పెన్షన్ (ఓపీఎస్) పథకాన్ని అమలుచేయాలని డిమాండ్ చేస్తూ... ఈనెల 31న జిల్లాలో భారీగా బైక్ ర్యాలీతో ప్రభుత్వానికి నిరసన తెలియజేయనున్నారు. అదే విధంగా సెప్టెంబర్ 1న జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలని నిర్ణయించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును నిరసిస్తూ నల్లబ్యాడ్జీలు ధరించి జిల్లా కలెక్టరేట్ వద్ద సామూహిక ధర్నాలు చేసేందుకు సన్నద్ధమవుతున్నారు. ఇప్పటికే ఈనెల 8, 9తేదీల్లో జిల్లాలోని మండల కేంద్రాల్లో ధర్నాలు, ర్యాలీలు విజయవంతంగా నిర్వహించారు. వచ్చేనెల ఒకటో తేదీన నిర్వహిస్తూ ఆందోళన కార్యక్రమానికి ఉపాధ్యాయులంతా సెలవు పెట్టుకుని పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారు. దీనికి సంబంధించి ఉపాధ్యాయ సంఘాలు సమావేశాలను నిర్వహించి ఉపాధ్యాయులను సమాయత్తం చేశారు. సీపీఎస్ రద్దుకై చేస్తున్న కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని నేతలు పిలుపునిచ్చారు.

మూడు దశాబ్దాలపాటు రెక్కలు ముక్కలు చేసుకున్న ప్రభుత్వ ఉద్యోగి పదవీ విరమణ చేస్తే... గ్రాట్యుటీ, పీఎఫ్ వచ్చేది. అలాగే ఇతర ప్రయోజనాలు దక్కేవి. దాంతో ఉద్యోగ, ఉపాధ్యాయ శేష జీవితం చీకూ చింత లేకుండా గడిచిపోయేది. పిల్లల చదువులు, పెళ్లిళ్లకు ఆందోళన చెందాల్సిన పడాల్సినపని ఉండేది కాదు. దురదృష్టవశాత్తు ఉద్యోగి ఒక వేళ మధ్యలోనే చనిపోయినా డెత్ గ్రాట్యుటీ/రిటైర్మెంట్ గ్రాట్యుటీ రూపంలో డబ్బులు అందేవి. దాంతో ఆ కుటుంబాలకు గతంలో ఓ భరోసా ఉండేది.

ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఆ భద్రత కరువైంది. అందుకేవారు కొత్త పింఛన్ విధానాన్ని రద్దు చేయాలని, గ్రాట్యుటీని మళ్లీ ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తున్నారు. 2004 సెప్టెంబర్ 1 నుంచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమల్లోకి వచ్చిన సీపీఎస్ (కాంట్రిబ్యూటరీ పింఛను విధానం) ప్రకారం సర్వీసు మొత్తం ఉద్యోగుల నుంచి మినహాయించుకున్న దానికి, ప్రభుత్వ వాటాను జతకలిపి, ఆ మొత్తం నుంచి కేవలం 60శాతం మాత్రమే ఉద్యోగులకు తిరిగి ఇస్తారు. అందులోనూ మళ్లీ 30శాతం మేరకు పన్ను కింద మినహాయించుకుంటారు. మిగిలిన 40శాతాన్ని షేర్ మార్కెట్‌లో ప్రభుత్వమే పెట్టుబడులుగా పెడుతుంది. సదరు ఉద్యోగికి 70 సంవత్సరాల వయస్సు వచ్చిన తర్వాతే చెల్లిస్తారు. ఆలోగా మరణిస్తే... ఉద్యోగి కుటుంబానికి అందుతుంది. సీపీఎస్ పథకం ప్రకారం.. రిటైరయ్యే/మృతిచెందిన నాటికి జమ కూడిన మొత్తంలో 40శాతం ఆయా కుటుంబాలకు అందాల్సి ఉంటుంది. కానీ పథకం ప్రారంభమై 13 ఏళ్లు గడిచినా, మార్గదర్శకాలు ఇప్పటివరకూ రూపుదిద్దుకోలేదు.


సీపీఎస్ రద్దు చేయాలని ఆందోళన చేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘ నాయకులు(ఫైల్)

తెలంగాణలో 1.20 లక్షల మంది ఉద్యోగులు సీపీఎస్‌లో ఉన్నారు. గత పదేళ్లలో వీరిలో వెయ్యి మంది పదవీ విరమణ (పర్మినెంట్ అయిన కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు) చేశారు. మరో 200 మంది మృతి చెందారు. వీరిలో ఏ ఒక్కరి కుటుంబానికి ఇంతవరకూ కనీసం ఒక్క రూపాయి కూడా అందలేదు. వీరికి పింఛను రావడం లేదు. గ్రాట్యుటీ లేదు. కాగా కొత్తగా వచ్చిన సీపీఎస్‌ను రద్దు చేయాలని, పాత పింఛను విధానాన్నే పునరుద్ధరించాలనే డిమాండ్‌తో గత కొన్నేళ్లుగా ఉద్యోగులు ఉద్యమిస్తు వచ్చారు. అయితే సీపీఎస్ అమల్లో ఉన్నా.. రిటైర్మెంట్, డెత్ గ్రాట్యుటీలను కూడా మంజూరుచేయాలని హర్యానా ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీచేసింది. గతంలో ఢిల్లీ ప్రభుత్వం కూడా ప్రభుత్వ ఉద్యోగులకు ఈ ప్రయోజనాన్ని కల్పించింది. దీంతో సీపీఎస్‌ను రద్దు చేయాలన్న ఆందోళనను కొనసాగిస్తూనే, అప్పటివరకూ ఢిల్లీ, హర్యానా తరహాలో తమకు కూడా రిటైర్మెంట్/డెత్ గ్రాట్యుటీని చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. దీనికోసం తెలంగాణ కాంట్రిబ్యూటరీ పింఛను పథకం ఉద్యోగుల సంఘం గత ఏడాది ఆగస్టు 26న వినతి పత్రం అందజేసింది. దాంతో ఎట్టకేలకు ఫైలు కదిలినా.. ఇప్పటి వరకు అడుగు ముందుకు పడలేదు. సీఎస్ నుంచి ఆర్థిక శాఖకు, అక్కడ నుంచి ట్రెజరీ శాఖకు, మళ్లీ అక్కడ నుంచి వెనక్కు వెళ్లడమే తప్ప ఫలితం లేదు. ఉద్యోగ నేతలు ఎప్పుడు అడిగినా ఫైలు సర్క్యులేషన్‌లో ఉంది కదా అన్న సమాధానమే వస్తోంది. తప్ప ఫలితం కనిపించడం లేదని ఉద్యోగ వర్గాలు పేర్కొంటున్నాయి.

సీపీఎస్ విధానంలోని లోపాలు

ఇప్పుడున్న పీఆర్సీ ప్రకారం గ్రాట్యుటీ రూ.12 లక్షలు వచ్చే అవకాశాలు లేవు. అలాగే. భవిష్యత్‌లో ఉద్యోగులు, ఉపాధ్యాయులు రిటైర్ అయ్యే సమయానికి ఆ గ్రాట్యుటీ రూ.30 లక్షలు ఉన్న ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదు. ముఖ్యంగా మనం 30నుంచి 35సంవత్సరాలు సర్వీస్ చేసి రిటైర్మెంట్ అయ్యాక అండగా, ఆసరాగా ఉండాల్సిన పెన్షన్ కనీసం ఎంత వస్తుందో కూడా ఎవరూ చెప్పలేని పరిస్థితి. అదే ఒక పాత పెన్షన్ ఉద్యోగి రిటైర్ అయితే చివరి మూల వేతనంలో 50శాతం (రిటైర్మెంట్ అయ్యేనాటికి వారి మూల వేతనం రూ.50 వేలు ఉంటే రూ.25 వేలు) పెన్షన్‌గా పొందుతాడు. ఉదాహరణకు ఇప్పుడు 2008 డీఎస్సీ వారి మూల వేతనం రూ.26,600 అనుకుంటే రిటైర్మెంట్ నాటికి వారి మూల వేతనం రూ.80 వేలు అనుకుంటే రూ.40వేలు పెన్షన్ రావాలి. కానీ మన కాంట్రిబ్యూషన్‌ను తీసుకెళ్లి షేర్ మార్కెట్లో పెట్టడం వల్ల కనీసం పెన్షన్ ఎంత వస్తుందో చెప్పలేని స్థితి. ఒక ప్రజాప్రతినిధిగా గెలిచిన వ్యక్తి పెన్షన్‌కు అర్హులు కానీ మనకు అర్హత లేదు. ఫ్యామిలీ పెన్షన్‌కి కూడా అవకాశం లేదు. ఉద్యోగి సర్వీసులో ఉండగా మరణిస్తే అతని సీపీఎస్ అకౌంట్లో జమ అయిన అమౌంట్ తిరిగి వచ్చే అవకాశం లేదు. రిటైర్మెంట్ కాగానే మనకు పెన్షన్ రాదు. 58 సంవత్సరాల వయస్సు నుంచి పెన్షన్ మొదలవుతుంది. అది కూడా 70 సంవత్సరాల వయస్సు వచ్చేవరకే, ఆ వయస్సు తర్వాత మన అకౌంట్లో ఎంత ఉంటే అంత అమౌంట్‌ని మనం బతికి ఉన్నట్లు సర్టిఫికెట్ సమర్పిస్తే ఇచ్చి రద్దు చేస్తారు. అంటే మొత్తంగా పెన్షన్ పొందేది 10 సంవత్సరాలే..

సీపీఎస్ ఉద్యోగి తెలుసుకోవాల్సిన జీవోలు..

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త పెన్షన్ 1-1-2004 నుంచి కాగా, దానికి అనుగుణంగా 1-9-2004 నుంచి మన రాష్ట్ర ప్రభుత్వం జీవో 3 విడుదల చేయటం ద్వారా ఉద్యోగులకు సీపీఎస్ విధానం అనే ఉరితాడును తయారుచేసింది. 3 జీవోను తిబుల్ బెనిఫిట్‌స్కీం అంటారు.

జీవో ఎంఎస్ నెంబర్ 653 ఫైనాన్స్ పెన్షన్-1 : ఇది 22-09-2004 అసెంబ్లీలో తీర్మాణం జరిగింది. దీని ప్రాప్తికి 1-9-2004 తర్వాత ఉద్యోగంలో చేరినవారికి రివైజ్డ్ పెన్షన్ రూల్స్-1980 వర్తించవు. ఈ జీవో కారణంగా గ్రాడ్యుటీ, కమ్యూటేషన్‌ను కోల్పోతారు.

జీవోఎంఎస్ నెంబర్ 654 : 22-09-2004న తీర్మాణం జరిగింది. ఈ జీవో ప్రకారం కొత్తగా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగంలో చేరిన వారందరికి జీపీఎఫ్ రూల్స్-1935 వర్తించవు. పెన్షన్, ఫ్యామిలీ పెన్షన్ రాదు.

జీవో ఎంఎస్ నెంబర్ 654 : ఇది కూడా 22-9-2004న అసెంబ్లీలో ఆమోదించారు. ఈ జీవో ప్రాప్తికి ఈ పథకంలో ఉద్యోగి సీపీఎస్ చందా నెలనెలా తమ జీతం నుంచి రికవరీ చేయబడుతుంది. చందా బేసిక్ డీఏ మీద పది శాతంగా నిర్ణయించారు. ఉద్యోగుల చందాకు సమానంగా ప్రభుత్వం తన వాటాను జమ చేస్తుది. ఈ రెండు మొత్తాలు న్యూపెన్షన్ స్కీం ట్రస్టుకు జమ చేస్తారు. వీరు తిరిగి ఫండ్ మేనేజర్ల (ఎస్బీఐ 34శాతం, యూటీఐ-32శాతం, ఎల్ఐసీ-34శాతం) ద్వారా వివిధ పెన్షన్ పథకాల్లో పెట్టుబడులు పెడతారు. అలా వచ్చిన మొత్తంలో ఉద్యోగి పదవీ విరమణ పొందేనాటికి జమ అయిన మొత్తంలో 60శాతం ఉద్యోగికి చెల్లిస్తారు. మిగిలిన 40 శాతం యాన్యుటీ షేర్‌లో పెట్టుడి పెట్టాల్సి ఉంటుంది. ఈ పెట్టుబడి నుంచి వచ్చే ఆదాయం ఆధారంగా ఉద్యోగి/అతని కుటుంబ సభ్యులకు పదవీ విరమణ పొందిన తర్వాత ఎంత మొత్తం వస్తుందో, ఎంత పెన్షన్ వస్తుందో ఖచ్చితంగా తెలియదు. ఈ జీవో పర్యవసానంగా ఉద్యోగి తన పదవీ విరమణ పొందిన తర్వాత సామాజిక, ఆర్థిక భద్రతను కోల్పోతాడు.

గ్రాడ్యూటీ : 2015 డిసెంబర్ 2న సదరు ఉద్యోగి ఏదైనా ప్రభుత్వ సంస్థగానీ, ప్రైవేట్ సంస్థలోగాని పనిచేస్తున్నప్పుడు, సదరు ఉద్యోగి ఆ సంస్థలో 240 రోజుల ఉద్యోగం చేస్తే అతను గ్రాడ్యుటీకి అర్హుడు. అంతేకాకుండా గ్రాట్యూటీ అతని హక్కుగా పేర్కొనటం జరిగింది.

పింఛన్ : సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి వై.వి. చంద్రచూడ్ అధ్యక్షతన ఏర్పడిన రాజ్యాంగ ధర్మాసనం డిసెంబర్ 17, 1982ఇచ్చిన సుప్రసిద్ధ చారిత్రాత్మక తీర్పులో వృద్ధాప్యంలో భద్రత కల్పించడం, ప్రభుత్వ బాధ్యతగా గుర్తించబడింది. పెన్షన్ గతంలో ఉద్యోగి చేసిన సర్వీసుకు బహుమానంగానే గాక వృద్ధాప్యంలో ఉద్యోగి అనాథగా మారకుండా సహాయపడేందుకు ఉద్దేశించబడింది.


ప్రాణం పోసుకున్న మెట్ట పంటలు

గణనీయంగా పెరిగిన సాగు

ఇబ్రహీంపట్నం : వరుస కరువుతో ఏటేటా పంటలు ఎండి దిగుబడులు తగ్గి తీవ్ర నష్టాలను చవి చూసిన ఇబ్రహీంపట్నం డివిజన్ రైతులు ఈ ఖరీఫ్ పంటలపై గంపెడాశలు పెట్టుకున్నారు. పెద్ద వర్షాలు కురువక చెరువులు కుంటల్లోకి నీరు రాకపోయినా అడపాదడపా కురుస్తున్న ఓ మోస్తరు, తేలికపాటి వర్షాలతో మెట్టలో పంట చేలు ఆశాజనకంగా ఉన్నాయి. జొన్న, మొక్కజొన్న పంటలు పాలు పోసుకునే దశలో ఉన్నాయి. ఆముదం చేలు కూడా పూత దశలో ఉండగా వరి చేలు పిలకల దశలో ఉన్నాయి. పత్తిచేలు కూడా ఏపుగా పెరుగుతున్నాయి. మరో 15, 20 రోజుల్లో జొన్న, మొక్కజొన్న పంటలు కోతకు వస్తాయి. కాగా మరో వారంలో వర్షం కురిసినా ఈ పంటలు ఇంటికి చేరుతాయి. ఏనాడూ లేనిది ఈ ఖరీఫ్‌లో సాగు విస్తీర్ణం బాగా పెరిగింది. ప్రధాన పంటలైన పత్తి 41,454 ఎకరాలు, వరి 9,322 ఎకరాలు, జొన్న 3,956 ఎకరాలు, మొక్కజొన్న 7,367, ఆముదం 2,898 ఎకరాల్లో సాగైంది. డివిజన్‌లో సాధారణ సాగు విస్తీర్ణం 85 వేల ఎకరాలు కాగా మొత్తం పంటల సాగు 79,894 ఎకరాలుగా ఉంది. సాగు విస్తీర్ణం పెరగడానికి కేసీఆర్ ప్రభుత్వం ప్రకటించిన పంటల పెట్టుబడి పథకం కూడా ఒక కారణంగా చెప్పవచ్చు. వచ్చే ఏడాది నుంచి ఈ పథకం అమలు కానున్నందున ఇప్పటినుంచే సాగుపై రైతులు దృష్టిసారించారు. చాలా కాలంగా బీడుగా ఉన్న భూములను ఈసారి సాగులోకి తెచ్చారు. ఈ డివిజన్‌లో మాడ్గుల మండలంలో పత్తి పంట సాగు గణనీయంగా అంటే 32,412 ఎకరాలు సాగు చేశారు. ఇక్కడ పత్తినే ప్రధాన పంటగా వేస్తున్నారు. ఇతర పంటలు, కూరగాయల సాగు పది శాతానికి మించలేదు.


ఇబ్రహీంపట్నంలో ఏపుగా పెరిగిన మొక్కజొన్న పంట

ఆయకట్టు మాత్రం తడువ లేదు..



ప్రభుత్వం కూడా రైతాంగానికి ప్రోత్సాహం ఇస్తున్నందున పంటల సాగు కూడా పెరిగింది. బోరు బావుల కింద వరి, కూరగాయల పంటలు సాగు చేశారు. కాగా వర్షాలకు పత్తి, మొక్కజొక్క, వరిలో తెగుళ్లు సోకుతున్నాయి. చెరువుల్లోకి నీరు రానందున ఆయకట్టు బీడుగా ఉంది.

-ఖాజామియా, రైతు ఇబ్రహీంపట్నం

పంటల సాగుపై రైతుల ఆసక్తి..



ఈసారి వర్షాలు బాగానే కురుస్తున్నందున మెట్టలో పంటలు బాగానే ఉన్నాయి. రైతులు కూడా ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేశారు. కాగా చీడ పీడలపట్ల అప్రమత్తంగా ఉండాలని రైతులకు సలహా చేస్తున్నం. ఈ ప్రాంతంలో పెద్ద వర్షాలు లేకపోయినా మెట్ట పంటలకు మంచి ఉపయోగంగా ఉంది.

- వై.శ్రావణ్‌కుమార్, ఏఈవో ఇబ్రహీంపట్నం

లక్ష్యం దిశగా పయనం



జస్టిస్ చంద్రకుమార్‌తో సదావెంకట్ రెడ్డి (ఫైల్)


- పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత
- సామాజిక స్పృహతోనే ప్రజలతో మమేకం
- రాచకొండ కీర్తికి అఖండ జ్యోతి
- బడి గుడి సంస్కార కేంద్రాలుగా 'సమాజ నిర్మాణం'
- అక్షర యజ్ఞానికి శ్రీకారం చుడుతున్న సదా వెంకటరెడ్డి

అతను సాధారణ మధ్య తరగతి రైతు కుటుంబంలో నుంచి వచ్చిన యువకుడు. బాగా చదివి తనకంటూ సమాజంలో ఓ గుర్తింపు తెచ్చుకోవాలని సగటు మనిషి లాగే తాను తపించాడు. అందుకు గాను కష్టపడి ఉన్నత చదువులు చదివాడు. చదివిన చదువులకు మంచి ఉద్యోగం పొందే అవకాశాలు తలుపు తట్టాయి. కానీ తనవంతుగా సమాజానికి ఏదైనా చేయాలనే తపనతో జ్ఞానసరస్వతీ ఫౌండేషన్ స్థాపించాడు. లక్ష్యం దిశగా సదా వెంకటరెడ్డి ముందుకు సాగుతున్న పదేండ్ల పయనంపై ప్రత్యేక కథనం.. **- యాచారం**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న బాలబాలికలలో దాగి ఉన్న నిగూఢ ప్రతిభను వెలికితీసి ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్ది సమాజానికి అందించి వారిలో దాగి ఉన్న ప్రతిభను లోకానికి చాటాలని ఉన్నత ఆశయంతో నిరంతరం శ్రమిస్తున్నా సదావెంకటరెడ్డి జీవనయానం ఆయన మాటల్లోనే.. మాది రంగారెడ్డి జిల్లా యాచారం మండలం నందివనపర్తి గ్రామం. మాది మధ్య తరగతి వ్యవసాయ కుటుంబం. తల్లిదండ్రులు వన్నవాడ శారదమ్మ, రఘుపతి రెడ్డిల ముగ్గురు సంతానంలో నేను మొదటి వాడిని మిగతా ఇరువురు తమ్ముళ్లు ప్రైవేటు ఉద్యోగాలు చేసుకుంటూ కాలం గడుపుతున్నారు. నా విద్యాభ్యాసం పదవ తరగతి వరకు స్థానిక పాఠశాలలోనే జరిగింది. ఇంటర్, డిగ్రీ నగరంలో జరిగిది. అనంతరం లా పూర్తి చేసిన అనంతరం జర్నలిజంలో డిప్లమా పూర్తి చేశా... లా పూర్తి చేయగా రెండు చేతుల నిండా డబ్బు సంపాధించే అవకాశముందని ఎవరైనా కాదనలేని విషయం. కాని నాకు డబ్బు సంపాదనకంటే పేదరికం కారణంగా విద్యార్థులు తమ ప్రతిభను కోల్పోకూడదని అలాంటి వాళ్లకు అండగా ఉండాలన్నదే ఆశయంగా పెట్టుకొని సాగుతున్నా.



లక్ష్యం క్యాంప్‌లో మాట్లాడుతున్న జేడీ లక్ష్మీ నారాయణ (ఫైల్)



పెద్ద చెరువుకు గంగా హారతి (ఫైల్)

స్ఫూర్తి కేంద్రంగా దేవాలయం

నా దృష్టిలో దేవాలయం అనేది మతానికి సంబందించిన విషయం కాదు. అది ముమ్మాటికి శక్తి కేంద్రంగా నేను భావిస్తా అందులో బాగంగానే 2006లో జ్ఞాన సరస్వతీ సేవాసమితి స్థాపించి మా ఊర్లో దాతల సహాయంతో శ్రీఅంజనేయ స్వామి, సరస్వతీమాత దేవాలయాల నిర్మాణం చేయడం జరిగింది. విగ్రహం, అమ్మ వారి ఆభరణలు అన్నింటికి కేవలం పాఠశాలల విద్యార్థుల సహాయంతోనే చేశాం. విద్యార్థుల వికాసం కోసం వారి భాగసామ్యంతోనే నిర్మించ బడ్డ జ్ఞాన సరస్వతీ దేవాలయంలో ప్రతి ఏటా వందలాది మంది చిన్నారులకు శ్రీవిద్యారణ్య భారతి స్వామీజీ చేతుల మీదుగా ఉచితంగా అక్షరాభ్యాసం చేయించడం జరుగుతుంది.

భావితరాలకు 'సంస్కారం'

భారతీయ సంస్కృతి లో 15 ఏళ్లలోపు బాలబాలికలకు అందించే సంస్కారమే వారు ఉన్నతంగా ఎదగడానికి ఉపయోగ పడుతుంది.అలాంటి సంస్కారం పిల్లలకు అందించడానికి గుడిని సూర్తి కేంద్రంగా బావిస్తున్నాం. పిల్లలకు ఉత్తమ సంస్కారం అందించే ప్రయత్నాలు జేస్తూ అమ్మఒడి బడి గుడి నినాదంతో సంస్కార వంతమైన సమాజ నిర్మాణం కోసం ముందుకు సాగుతున్నా.

పల్లె ఆణిముత్యాలకు పదును

ప్రభుత్వం బడుల్లో చదివే నిరుపేద విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికి తీసి ప్రోత్సహించిస్తూ వారిని పల్లె పిల్లలు ఆణిముత్యాలుగా సమాజానికి పరిచయం చేయాలన్నదే నా ప్రదాన ఆశయం... తల్లిదండ్రుల పేదరికం, నిరక్ష్యరాస్యత కారణంగానే వారిలో దాగి ఉన్న ప్రతిభ వెలుగులోకి రావడం లేదు. ఇలాంటి విద్యార్థులను ఎంపిక చేసి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నాం. చదువుతో పాటు వారిలో దాగి ఉన్న అనేక ఇతర అంశాలైన యోగాసనాలు, వ్యాస రచన, ఉపన్యాసం, పాటలు, చిత్రలేఖనం, వేదగణితం, స్పోకెన్ ఇంగ్లీష్ తదితర అంశాలలో ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తున్నాం. ముఖ్యంగా వారిలో అలుముకున్న భయం పొగ్గడడం కోసం చర్చాగోష్టులు, ఉపన్యాసపోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించి వారిని చైతన్య పరుస్తుండటంతో పల్లె ఆణి ముత్యాలుగా రాణిస్తున్నారు.

లక్ష్యం దిశగా పదేండ్లు

ప్రభుత్వ పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలకు ముందు చదువుకోవడానికి అనువైన వాతవరణం కల్పించే దిశగా విద్యాశాఖ సమన్వయంతో ప్రతి ఏటా 450 మంది విద్యార్థులకు ముందుగా పోలీ పరీక్ష నిర్వహించి విద్యార్థులను ఎంపిక చేసి 40 రోజుల పాటు లక్ష్యం శిబిరం పేరుతో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం. వారికి ఉచిత భోజనం స్టడీ మెటీరియల్స్ ఉచితంగా అందిస్తున్నాం. ఇప్పటి వరకు 3500 మందికి లక్ష్యం క్యాంపు ద్వారా శిక్షణ ఇప్పించగా వారిలో నుండి అధిక సంఖ్యలో ప్రతిష్టాత్మకమైన ట్రి పుల్ ఐటీలో సీట్లు సాధించడం నాకు ఎంతో తృప్తినిస్తుంది. ప్రభుత్వ పాఠశాలలో చదివే నిరుపేద విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారిని సమాజానికి అందించాలన్నదే నాముందున్న లక్ష్యం.

ప్రతిభ పురస్కారం

సర్కారు బడుల్లో చదివి పదవ తరగతిలో అత్యుత్తమ పలితాలు సాధించిన విద్యార్థులకు ప్రతిభపుర స్కారాలందిస్తున్నాం. అత్యధిక మార్కులు సంపాదించిన పల్లెపిల్లలను ఆత్మీయ ప్రతిభాపురస్కారాలతో ప్రతి ఏడాది సన్మానిస్తున్నాం. ప్రభుత్వ బడులలో చదివే విద్యార్థులను సంస్కారవంతులుగా సమాజంలో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడం కోసం నిరంతరం శ్రమిస్తున్న. 15 ఏళ్లలోపు పిల్లల్లో సంస్కారం నేర్పితే ముమ్ముందు వారు జీవితంలో ఎన్ని అవాంతరాలు వచ్చినా ధైర్యంగా నిలబడి కష్టాలను తీర్చుకోవడంతో పాటు తోటి వ్యక్తికి సాయపడేలా చిన్నారులను చైతన్యం చేయడం కోసం శ్రమిమిస్తున్నాం.

సాయం చేసే చేతుల కోసం వారధి

సాయం కావాల్సిన వారికి సాయం చేసే చేతులను అనుసందానం చేయడం కోసమే వారధి కార్యక్రమాన్ని తీసుకుంటున్నాం. ఇందులో విద్యార్థులకు బ్యాగులు నోటు పుస్తకాలు బాలికలకు సైకిళ్ల అవసరమైన చోట గ్రంథాలయాలు ఏర్పాటు చేయడంకోసం దాతల సహయ సహకారం తీసుకోవడం జరుగుతుంది. జ్ఞాన సరస్వతి సేవా సమితి విజయం వెనుక దాతల సహకారం మాత్రం మరువలేనిది. ఉన్నత ఆశయంతో ముందుకు సాగుతుంటే ఎందరో ఆత్మీయలు తమవంతుగా సహకారాలు అందిస్తూ చేయుతనిస్తున్నారు. ఈ సంస్థ విజయం వెనుకా ముందు కూడా వారే ఉన్నారన్నది నిజం.

రాచకొండ కీర్తికి అఖండ జ్యోతి

వందల సంవత్సరాల క్రితం ఎంతో వైభవోపేతంగా వెలిగి యావత్ తెలంగాణకే తలమానికంగా ఉన్న రాచకొండ ఏండ్ల తరబడి పాలకుల నిరాధరణకు గురవుతుంది. నాటి స్పూర్తి వంతమైన రాచకొండ వైభవాన్ని భావితరాలకు అందించాలనే సత్ సంకల్పంతో ప్రతి ఏటా వీరపట్నం అఖండ పేరుతో ఇబ్రహీంపట్నం పెద్దచెరువుకు గంగా హారతి ఇచ్చి అఖండ జ్యోతిని రాచకొండ వరకు తీసుకెళ్లడం ప్రతి సంవత్సరం చేస్తూనే ఉన్నాం. తెలంగాణలో తోలి భోనం గోల్కండ నుండి తీస్తున్నట్లుగానే అంతకంటే పురాతనమైన వీర చరిత్ర కల్గిన రాచకొండ రాజుల ఆరాధ్య దైవం సరలమ్మకు తొలిభోనం అందేలా ప్రయత్నాలు చేస్తున్నాం.

భావి తరాలకు ఆధారం మొక్క

పర్యావరణ పరిరక్షణలో చెట్లకున్న ప్రాధాన్యత గుర్తు చేస్తూ భావితరాలకు బాటలు వేయాలనే సత్ సంకల్పంతో విధ్యార్థి దిశనుండే వారికి సామాజిక స్ఫూర్తి కల్గించే దిశగా పని చేస్తున్నాం. ఇప్పటి వరకు వివిధ పాఠశాలలో రెండువేలకు పైగా చెట్లు నాటడమే కాకుండా వాటికి ట్రీగార్డుతో రక్షణ కల్పించి ప్రతి మొక్కను బతి కించ గలిగాం. విద్యార్థులకు అవసర మైనటువంటి పంచవటి పేరుతో ఉన్నటు వంటి వేప, ఉసిరి, రావి, జమ్మీ, ఏకబిల్వ వృక్షాలను ప్రత్యేకంగా నాటుతున్నాం.

విద్యార్థుల వికాసం కోసం..

విద్యార్థులకు మూడొందల అరవై రోజుల పాటు నిరంతర అక్షర యజ్ఞం జరిగేలా ప్రయత్నాలు ముమ్మరం చేశాం. అందుకు గాను వినోభా డెవలప్‌మెంట్ సొసైటీ చైర్మన్ గున్నా రాజేందర్‌రెడ్డి సహకారంతో ఐదెకరాల స్థలంలో సాధన కుటీర్ ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. త్వరలోనే నిరంతర యజ్ఞం ప్రారంభం కానుంది.

చదువుతోనే పేదరికం నిర్మూలన

కేవలం సమాజంలో నిరక్షరాస్యత కారణంగానే పేదరికంతో జనం బాధపడుతున్నారు. తమ కష్టాలు తీర్చుకోవడం కోసం పొద్దన్నక రాత్రనక శ్రమించినా జనం పేదరికంలో మగ్గుతున్నారు. అదే పేద పిల్లలను ఉన్నత చదువులు చదివిస్తే వారు ఏదో ఒక చోట ఉద్యోగం సద్యోగం చేసి కాలంగడుపుతారు. నాలుగు పైసలు సంపాదించి పేదరికం నుంచి బయటకొస్తారన్నదే నా భావన.



ప్రతిభ పురస్కారాలలో మాట్లాడుతున్న అప్పటి కలెక్టర్ వాణీశ్రీ (ఫైల్)



దిగొచ్చిన 'ఆపిల్'



ఆమనగల్లు : పోషకాల పండుగా ప్రసిద్ధిగాంచిన ఆపిల్ ధరలు సామాన్యులకు అందుబాటులోకి వస్తున్నాయి. గత నెలలో 30 నుంచి 40 రూపాయలు ధర పలికిన ఆపిల్స్ నేడు సైజు, రకాన్ని బట్టి మార్కెట్లో రూ. 10 నుంచి 15వరకు లభిస్తున్నాయి. అందుబాటులో ఉన్న ఆపిల్ ధరలు పేద, మధ్య తరగతి ప్రజలకు, రోగ్రస్థులకు ఆనందాన్ని కలిస్తున్నది. ఆమనగల్లు పట్టణంలో శ్రీశైలం-హైదరాబాద్ జాతీయ రహదారి, ఆమనగల్లు-మాడ్గుల రహదారిలో పదిరోజులుగా ఆపిల్స్ విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. స్థానిక వ్యాపారులు హైదరాబాద్ మార్కెట్ నుంచి ఆపిల్ పండ్లను హోల్‌సెల్‌గా కొనుగోలు చేసి తీసుకు వస్తున్నారు. రవాణా ఖర్చు, కూలీ గిట్టుబాటు చూసుకొని వాటిని విక్రయిస్తున్నారు. ఆమనగల్లు పట్టణంలో ఆపిల్ విక్రయాలతో వందలాది మంది మహిళలు జీవనోపాధి పొందుతున్నారు. ప్రధాన రహదారిపై ఆయా విక్రయాలు ప్రముఖ ఫ్రూట్ మార్కెట్లుగా తలపిస్తున్నాయి. ధర తగ్గడంతో వాటి విక్రయాలు ఊపందుకున్నాయి. ఆమనగల్లు పట్టణం ఏళ్ల కాలం నుంచి పండ్ల విక్రయానికి ప్రసిద్ధి అని చెప్పుకోవచ్చు. ఇక్కడ చాలమంది మహిళా వ్యాపారులు పండ్ల విక్రయాలతో కుటుంబ పోషణకు ఆసరాగా నిలుస్తున్నారు.

టంగ్ ట్విస్టర్స్

1. Clean clams crammed in clean cans.
2. There those thousand thinkers were thining how did the other three thieves go through.
3. Singing Sammy sung songs on sinking sand.
4. Picky people pick Peter Pan PeanutButter, 'tis the peanut-butter picky people pick.

సూక్తి

అసత్యంతో సాధించే విజయం కంటే.. సత్యంతో సాధించే పరాజయమే మేలు.

ఔనా!



డాల్ఫిన్లు ప్రతి అరగంటకు ఒకసారి సముద్ర ఉపరితలానికి వచ్చి ఊపిరి పీల్చుకుంటాయి.

అద్దాల మయసభ

అదో అద్దాల దారి. అందులో అడుగుపెట్టామో.. ఎటు వైపు చూసినా ప్రతిబింబాలే కనిపిస్తాయి. ఏ దిక్కుకు వెళ్లాలో అర్థం కాదు. కాలు తీసి కాలు వేద్దామంటే.. అంతా అయోమయం. అద్దాల తళుకులు, మిరుమిట్లుగొలిపే కాంతులు కనులను మాయ చేస్తాయి. మరి అద్దాల దారుల్లో అసలు దారేదో కనుక్కోవడమే దీని ప్రత్యేకత. ఇదో 'దారి కనుక్కోండి' పజిల్ అన్న మాట. సింగపూర్‌లోని 'విజ్ఞాన కేంద్రం'(సైన్స్ సెంటర్)లో ఆకట్టుకుంటున్న ఈ 'మిర్రర్ మేజ్' ఓ ఆధునిక మయసభ అన్నమాట!





'దారి కనుక్కోండి' పజిల్ అంటే చాలామందికి ఎంతో ఇష్టం. చాలా దేశాల్లో రకరకాల 'మేజ్ పజిళ్లు' పర్యాటకులను ఆకట్టుకుంటాయి. మొక్కజొన్న, పొద్దు తిరుగుడు తోటల్లోనూ తికమక పెట్టే దారులు ఏర్పాటు చేస్తుంటారు. అలానే సింగపూర్‌లో 'సైన్స్ సెంటర్' ఏర్పాటు చేసి 40 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఇటీవలే అందులో ఓ 'మిర్రర్ మేజ్'ను ఏర్పాటు చేశారు. పెద్ద పెద్ద అద్దాలు ఫ్రేములతో దీన్ని తీర్చిదిద్దారు. ఇందులోకి అడుగుపెడితే చాలు.. పైనా, కిందా, ఎటు వైపు చూసినా అద్దాల అందాలే. ఒకటికి పది ప్రతిబింబాలు కనిపిస్తుంటే.. అంతా అయోమయంగా తోస్తుంది. ఎటువైపు వెళ్లాలో తెలియదు. దారి ఉంది కదా అని అటు వైపు వెళ్లామో.. అంతే అది 'డెడ్ ఎండ్'ను సూచిస్తుంది. ప్రతి మలుపులో భ్రమింపచేసే ఎన్నో మాయలు. అసలు దారి ఎటు ఉందో తెలుసుకుంటే ఈ పజిల్ పూర్తి చేసినట్టే. ఈ అద్దాల గందరగోళానికి తోడు, మిరుమిట్లు గొలిపే లైట్ల కాంతులు కళ్లను తప్పుదోవ పట్టిస్తాయి. మొత్తంగా 270 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఆ అద్దాల మేజ్ సందర్శకులన ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఈ మేజ్ సెప్టెంబర్ వరకు పర్యాటకుల కోసం అందుబాటులో ఉంటుంది. మయసభను తలపిస్తున్న ఈ మాయ అద్దాల దారిలో నడుస్తూ, తెగ సంతోష పడుతు ఆ జ్ఞాపకాల్ని తమ సెల్‌ఫోనుల్లో బంధించుకుంటున్నారు. ఎవరైనా ఉచితంగానే మిర్రర్ మేజ్‌ను సందర్శించవచ్చు.

- **ఆసియాలోని అతి పెద్ద 'మిర్రర్ మేజ్'గా ఇది రికార్డు సృష్టించింది.**
- **కాంతి భౌతిక ధర్మంతో పాటు, రంగులు కలిగించే భ్రమను సందర్శకులకు తెలియజేయడమే ఈ మిర్రర్ మేజ్ లక్ష్యమని నిర్వాహకులు అంటున్నారు.**
